


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 07 ఆగస్టు 2025

పేజీలు 12




# అద్భుతాల కళా సృష్టి
# చేనేత రంగం

- అగ్గిపెట్టెలో ఒదిగేలా పట్టుచీర తయారు చేసిన ఘనత నెతన్నది
- ఎల్లలు దాటిన ధర్మవరం పట్టుచీర
- భౌగోళిక గుర్తింపు వెనుక .నేతన్నల నిరంతర కృషి
- డిజైనింగ్లోను అద్భుతాలకు కొదవలేదనీ నిరూపిస్తున్న చేనేతలు
- పవర్లూమ్ రాకతో తలకిందులైన చేనేత బతుకులు
- భవిష్యత్తులో పూర్తిగా మరుగునపడే పరిస్థితిలో చేనేత రంగం

నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

వ్యవసాయం తర్వాత రెండో అతిపెద్ద పరిశ్రమ చేనేత రంగం. లక్షలాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా సుఖసంతోషాలతో జీవనం గడిపే పరిస్థితి. ఈ రంగంలో కులాలు మతాలు తారతమ్యాలు లేవు. అందరూ ఈ రంగంలో స్థిరపడి తమ సత్తా ఏమిటో చాటుతూ వస్తున్నారు. ఇందులో చేనేతపరంగా ధర్మవరానికి ఎనలేని ప్రత్యేక స్థానం ఉంది. అందుకే ధర్మవరాన్ని చేనేతకు పుట్టినిల్లుగా దేశ విదేశాలలో సైతం ఖ్యాతినార్జించింది.

■ శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ✍

04



## దొడగట్ట చెరువుకు జలకళ

### ఆనందం వ్యక్తం చేసిన రైతులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : బుధవారం రాత్రి కురిసిన వర్షాలకు మండలంలోని దొడగట్ట చెరువు జలకళ ను సంతరించుకుంది.. ఈ సందర్భంగా రైతులు చెరువు నిండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికీ బోరులో నీటి శాతం తగ్గిపోవడంతో రైతులకు నీటి శాతం తక్కువగా వచ్చేవి ఈ క్రమంలోని భారీ వర్షాలు రావడంతో నీటి బోరు శాతం పెరుగుతోందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.. దొడగట్ట చెరువును జలకళ ను సంతరించుకోవడంతో దాద్షాపు 50% మేర చెరువు నిండింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఆనంద యోగం వ్యక్తం చేశారు.






## విశ్వాసమే శ్వాసగా..

### తిరిగిరాని లోకాలకు తోడుగా..

కుక్కపిల్లతో, పాటు పెంచిన యువకుడు కూడా కుక్క మీద ప్రేమతో నెల రోజుల్లో గుండెపోటుతో మృతి.

04



## నేడు జాతీయ చేనేత దినోత్సవం

- నేతన్న విగ్రహం వద్ద ఘనంగా ఏర్పాట్లు
- హాజరుకావనున్న మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ చేతన్, పరిటాల శ్రీరామ్

06





## పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ చుక్కల భూముల ప్రక్రియ వేగవంతం చేయాలి..

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల పై ప్రత్యేక దృష్టిని సారించి వాటిని అమలు చేయాలని అలాగే సి.యం.ఓ. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రెవెన్యూ సెక్టార్, పిజిఆర్ఎస్, వివిధ సేవా పోర్టల్ల ద్వారా వచ్చిన ఫిర్యా దుల పెండింగ్ పనులను వేగవంతం చేసిఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి డివిజన్, మండల స్థాయి రెవెన్యూ సెక్టార్ తదితర అంశాలకు సంబంధించిన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ కలెక్టర్ సమీక్షిస్తూ ముఖ్యంగా వివిధ రీతిలో స్వీకరించిన ఫిర్యాదులపై స్పందించి వాటినిక్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో ఆయా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది సేవలను విని యోగించుకొని

03




## అనంతపురం వన్ టౌన్ సిఐగా,

# వెంకటేశ్వర్లు ఖరారు?

### నేడో రేపో,బాధ్యతలు?

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్

అనంతపురం నగరంలోని వన్‌టౌన్‌లో వెంకటేశ్వర్లు, సిఐగా బాధ్యతలు చేపట్టే అవకా శం ఉన్నట్లు సమాచారం. లత 60 రోజులుగా వన్ టౌన్ లో సీఐ లేక ఇన్చార్జిల ద్వారానే విధులు నిర్వహిస్తున్నారు ప్రతిరోజు సమస్య లపై వచ్చే బాధితులు సమస్యలు

03




# తల్లిపాలు తప్పక తాగించాలి
## ఐసీడీఎస్ పీడీ నాగమణి



పామిడి, మేజర్ న్యూస్ : పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెలల వరకూ తప్పకుండా తల్లిపాలు తాగించాలని ఐసీడీఎస్ పీడీ నాగమణి పేర్కొన్నారు. పట్టణంలోని పామిడి-1 అం గన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలను ప్రేమగా నిమురుతూ బిడ్డను బాగా హత్తు కొని తల్లిపాలు పట్టించాలన్నారు. పిల్లలకు అనారోగ్యంగా ఉన్నప్పుడు తల్లి ప్రేమతో తొందరగా నయం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బాలామృతం రోజుకు మూడు పూటలా తినిపించాలన్నారు. బాలింతలు, చిన్నారులు ఆరోగ్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. ఎంతసేపు నిద్రపోతే అంతగా తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. రోజూ నిమ్మరసం తాగితే జ్వరం రాదన్నారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే వాలిపోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో సీడీపీఓ భారతి, సూపర్వైజర్లు రామలక్ష్మి, లక్ష్మీనారాయణమ్మ, హెల్త్ ఎం పీహెచ్ఎ శివయ్య, అంగన్ వాడీ వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు తది తరులు పాల్గొన్నారు.

# ఏపీ జెన్కోకోసం భూములు అప్పగింత



యాడికి, మేజర్ న్యూస్ : కమలపాడు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ (950ఎం డబ్ల్యు) స్థాపన కోసం కుందనకోట గ్రామంలో 179.523 ఎకరాలు, కమలపాడు గ్రామంలో 75.38 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములను ఏపీ జెన్కో వారికి ముందస్తు స్వాధీనంకు అప్పగించినట్లు యాడికి తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం నందు యాడికి తహశీల్దార్ ప్రతాప్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసు లు, మండల సర్వేయర్ శేషసాయి, విలేజ్ సర్వేయర్ మౌలాలి, గ్రామ రెవిన్యూ అధికారి భీమ, గంగన్న, నాయుడు మరియు జెన్కో సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు అన్ని రకాల శ్రేయస్కరం
## ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, తల్లిపాలతో శిశువు తో పాటు తల్లి ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని ఉరవకొండ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. బుధవారం స్థానిక సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి నిర్వాహకులకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల విశిష్టతలు వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టించాలని, శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదన్నారు. గర్భాశయం యధాస్థితికి వస్తుందని, తల్లి బిడ్డల మధ్య మరింత అనుబంధం పెరుగుతుందని చెప్పారు. మురుపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అవగాహన కల్పించారు. ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులతో కలిసి స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. బాలింతలు, గర్భవతుల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన పెంచుతామని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత, ఏసిడిపిఓ ఎల్లమ్మ, వెలుగు సిసి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోండి
## నెరమెట్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఖరీఫ్ రైతులు ప్రీమియం చెల్లించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా గడువు ఆగస్టు 31 వరకు పొడిగించిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. బుధవారం మండలంలోని నెరమెట్ల గ్రామంలో ఏవో రామకృష్ణుడు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సచివాలయం వద్ద రైతులను సమావేశపరచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ పంటల భీమా అమలుపై ఖరీఫ్ రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ పొలాల్లో ఈ పంట నమోదు ను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో 1553 ఎకరాలలో ఈ పంట నమోదు జరిగినట్లు వెల్లడించారు. ప్రతి రైతు తమ పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ పంటల బీమా పథకాలు అమలులో ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు పథకాలకు ఆగస్టు 31 వరకు ప్రీమియం చెల్లింపు గడువు పొడిగించారని గుర్తు చేశారు. బ్యాంకుల్లో రుణం తీసుకోని రైతులకు ఈనెల 14 వరకు గడువు ఉన్నట్లు, రుణం తీసుకున్న రైతులకు ఆగస్టు 31 వరకు గడువు ఇచ్చినట్లు తెలిపారు. గడువులోపు రైతులు ప్రీమియం చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కౌలు రైతులు ప్రతి ఒక్కరు కౌలు గుర్తింపు కార్డులు తీసుకోవాలని తెలిపారు. డ్రోన్ పథకము అందుబాటులో ఉందని రైతు మిత్ర గ్రూపులకు ఈ డోన్ పథకము వర్తిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటనారాయణ, విఏఏ గంగాధర్, తెదేపా నాయకులు వన్నారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వాల్మీకి నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్: గుంతకల్లు పట్టణంలోనీ వాల్మీకి నగర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జె పద్మావతి మాట్లాడుతూ తల్లి బిడ్డకు పాలు పట్టడం వల్ల తల్లి కి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా తక్కువ అని, ముర్రుపాలు బిడ్డ పుట్టిన వెంటనే తాగించడం ద్వారా 6నెలల వరకు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి కలిగిస్తుంది, అతిసార వ్యాధి నుండి కాపాడుతుందని, బిడ్డకు 2సంవత్సరాల వరకు తల్లి పాలు పట్టడం వల్ల బిడ్డ మెదడు అభివృద్ధి 80శాతం ఈ వయసులో జరుగుతుంది కావున బిడ్డ చురుకుగా, ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ సమావేశంకి వాల్మీకి నగర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ తులసి, ఏఎన్ఎం సలోమి, ఎం ఎస్ కె లస్సీ, ఎడబ్ల్యూడబ్ల్యూలు జి పార్వతి, కళ్యాణి, సరస్వతి, రామాంజినమ్మ, మారుతీ ప్రసన్న ఆదిలక్ష్మి, హెల్పర్ సుమతి గర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు.

# అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని... ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఆందోళన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న ముష్టూర్ ఆదర్శ పాఠశాలకు ప్రతిరోజు ఒకే బస్సులో 150 మంది విద్యార్థులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థిని విద్యార్థులు వాపోయారు. అదనంగా మరో రెండు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉరవకొండ ఆర్ టి సీ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. విద్యార్థులు అరగంటకు పైగా రోడ్డుపై బైఠాయించడంతో అక్కడి రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ప్రారంభం నుంచి ఒకే బస్సులో 150 మంది విద్యార్థులు వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇబ్బందులను ఎన్నోసార్లు ఉరవకొండ డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేసినా ఆయన పట్టించుకోవడంలేదని విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు అక్కడికి వచ్చి వారికి నచ్చ చెప్పారు. సమస్యను పరిష్కరిస్తామని ఆర్టీసీ అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థుల ఆందోళన విరమించారు.



# పి యాలేరు వై కొత్తపల్లి గ్రామపంచాయతీలో "మీ సమస్య మా బాధ్యత" కార్యక్రమం

ఆత్మకూరు, మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం పి యాలేరు, వై కొత్తపల్లి గ్రామపంచాయతీ నందు బుధవారం శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ప్రభుత్వ సచివాలయ అధికారులు హాజరై గ్రామంలోని ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని వినతి పత్రాలను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, క్లస్టర్ ఇంచార్జ్ లు కృష్ణ మోహన్ చౌదరి, వెంకటనారాయణ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వడ్డే నాగేంద్ర, యూనిట్ ఇంచార్జ్ గుజ్జల వెంకటేష్, పి యలేరు సీనియర్ నాయకుడు సాయినాథ్ రెడ్డి, మహేష్, ఆత్మకూరు తెలుగుదేశం నాయకులు కందుల ఓబుళపతి, రాందాస్, ఆనంద్, సింగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు సాకే రామకృష్ణ, వై కొత్తపల్లి తెలుగుదేశం నాయకులు బోయ శ్రీరాములు, బోయ రమేష్, బోయ లక్ష్మీనారాయణ, పోతిరెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఏ గడపకు వెళ్లినా జగన్.. జగన్ అంటున్నారు ప్రజలు
## - కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రతి గ్రామములో ఏ గడప గడపకు వెళ్ళిన జగన్ అని, జగన్ ప్రవేశపెట్టిన పథకాలనే గుర్తు చేస్తున్నారని మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి అన్నారు. కనేకల్ మండల పరిధిలోని జక్కలవాడికి గ్రామం నందు ముమ్మరంగా బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం బుధవారం మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించిన వైయస్సార్ సీపీ నాయకులు వివరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఏ గడపకు వెళ్లినా అందరి నోటా ఒకే మాట మాకు జగన్ ప్రభుత్వం లోనే బాగా పథకాలు వస్తుండేవి, ఇప్పుడేం రాలేదు అంటూ ఆవేదన చెందుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మా రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, బీసీ విభాగ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చుమర్రి, హళ్లి నాగరాజు, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి కన్నారి ఉషారాణి, హనుమంత రెడ్డి, భారతి తదితరులు పాల్గొన్నారు.







# హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గ్రాండ్‌గా ఇన్వెస్టిట్యూర్ సెర్మని

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఇన్వెస్టిట్యూర్ వేడుక అనేది ఒక వ్యక్తికీ కొత్త పదవి లేదా హెరీదాను అప్పగించే ఒక సాంప్రదాయ కార్యక్రమం. ఈ వేడుకలో, ఒక వ్యక్తికీ సాధారణంగా ఒక నిర్దిష్టమైన చిహ్నం లేదా గుర్తింపును ప్రదర్శిస్తారు. హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అనంతపురంలో దీనిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ ను ఎన్నుకొనుటకు విద్యార్థుల ద్వారా ఎలక్షన్స్ జరిపించి వీరి ఫలితాల ద్వారా అభ్యర్థులను ఎన్నుకోవడం జరిగింది. హెడ్ బాయ్ గా పి. రాజ్ కుమార్, హెడ్ గర్ల్ గా పి. జ్ఞాన మహిత, డిప్యూటీ హెడ్ బాయ్ గా బి. కౌషిక్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా కె. అక్షయ. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిఎం రామసుబ్బారెడ్డి, సీఈఓ ప్రతాప్ రెడ్డి, ఏజీఎం శంకర్ నారాయణ హాజరయ్యారు. వీరు మాట్లాడుతూ మన ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల పాత్ర గురించి విద్యార్థులకు తెలియజేస్తూ అలాగే ఓటు ద్వారా ఎన్నుకోబడే నాయకుల గురించి అవగాహన కల్పిస్తూ పాఠశాల ప్రతిష్ఠను పెంచేందుకు కృషిచేసేలా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయాల్సిన భాధ్యత పాఠశాలకు ఉన్నది. కావున ఎన్నికలను నిర్వహించి గెలుపొందిన స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా అభ్యర్థులకు నియామక బ్యాడ్జిట్స్ అందించారు. అదే విధంగా గెలుపొందిన విద్యార్థులకు అందరి విద్యార్థుల సమస్యలు తెలుసుకొని మేనేజ్మెంట్ కు ఎప్పటికప్పుడు తెలియజేయాలి. అని నిబద్ధతిలో అంకితభావంతో కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొని వారికి అభినందనలు తెలిపారు.

## అనంతపురం వన్ టౌన్ సిఐగా వెంకటేశ్వర్లు ఖరారు?

▸▸ మొదటి పేజీ తరువాయి

పరిష్కారం కాక వెనక్కి పోతున్నారు. పూర్తిస్థాయిలో సీఐగా బాధ్యతలు చేపట్టేందుకు చాలా పేర్లు వినబడిన ప్పటికీ తుదకు వెంకటేశ్వర్లు సిఐగా బాధ్యతలు చేపడుతున్నట్లు సమాచారం. అనంతపురం వన్ టౌన్ పరిధిలో మార్కెట్ బంగారం షాపు లు ప్రతినిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలు బిజి నెస్ ఏరియాల్గా కమలానగర్, సమస్యాత్మక ప్రాంతాలుగా రాణి నగర్, భవాని నగర్, మున్నా నగర్, టీవీ టవర్, సమీపంలో ఉన్న ప్రాంతాల్లో ప్రతిరోజు వైట్ కాలర్ ,మోసాలు చేస్తున్నట్లు ప్రతిరోజు ఫిర్యాదులు వస్తూ ఉంటాయి. మొత్తం నగరంలో 50 వార్డులు ఉండగా 19 వార్డులు వన్ టౌన్ కే ఉన్నాయి పూర్తి స్థాయిలో సమస్యలు పరిష్కారం కాక గత 60 రోజులుగా ప్రజలు ప్రతిరోజు స్టేషన్ కి వస్తూ, వెనక్కి పోతున్న పరిస్థితి.

## బస్టాండును అభివృద్ధి చేస్తాం

**- ఏపీఎస్ ఆర్టీసీ కడప రీజనల్ చైర్మన్ పూల నాగరాజు**



**పామిడి, మేజర్ న్యూస్:** ఆర్టీసీ బస్టాండ్ను అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటా మని ఏపీఎస్ ఆర్టీసీ కడప రీజనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నా రు. పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ను బుధవారం సాయం త్రం ఆకస్మికంగా ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం లో వెలసిన వ్యాపార దుకాణా లుపై ఆరా తీశారు. పక్కాగా లీజ్ అగ్రిమెంట్, కొలతలు సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది ఒకసారి పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. శిథిలమైన మరు గుదొడ్లను తొలగించి నూతన మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. బస్టాండ్ ఆవరణంను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి బస్సు బస్టాండ్లోకి వచ్చి వెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, గుంతకల్లు డీఎంలు భూపాల్, గంగాధర్, కంట్రోలర్ గోపాల్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన మట్టి మిద్దె

**సహాయం అందించిన పయ్యావుల సోదరులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి మట్టి మిద్దె కూలిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శీనప్ప ఆదేశాల మేరకు మంగళవారం టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఎస్సీ కాలనీలో మల్లేసి సువర్ణమ్మ వారి దగ్గరికి పోయి ఇల్లు కూలిపోవడంతో తక్షణ సహాయంగా 3000 రూపాయలు ఇవ్వడం జరిగింది. అలాగే వీఆర్వో శ్రావణి మరియు హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్ నేల కూలిన ఇంటిని పరిశీలించి ఈ ఇంటికి వెంటనే నష్టపరిహారం అందించే విధంగా అలాగే కొత్తగా నిర్మించుకొనుటకు ఇల్లు మంజూరు చేయాలని టిడిపి నాయకులు వీరికి తెలిపారు.

## ఎరువుల దుకాణాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్, ఏవో



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా మండల తహసిల్దార్ అనిల్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా గోదాముల్లో ఉన్న ఎరువులను స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేసిన ఎరువుల వివరములను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎరువుల లభ్యత యొక్క వివరములను ఖచ్చితంగా దుకాణం నందు పట్టికపై నమోదు చేయాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడిన సంబంధిత ఎరువుల దుకాణం పై కేసు నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## చదువుకున్న బడి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారి, ప్రస్తుత గుత్తి డివైఈవో పాటిల్ మల్లారెడ్డి తాను చదువుకున్న పాఠశాల "బడి రుణం" తీర్చుకోవాలని ఉద్దేశంతో గత సంవత్సరం నుండివిద్యార్థులను ప్రోత్సహించి బహుమతులను అందించే విధానాన్ని ఈ సంవత్సరం కూడా విద్యార్థులను ప్రోత్సహించాలనీ ఉద్దేశంతో జూలై నెలలో 6వతరగతి నుండి 10వ తరగతి వరకు అత్యధిక హాజరైన 55విద్యార్థులకు బహుమతులను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటప్రసాద్, ఉపాధ్యాయ బృందం చేతులమీదుగా అందించడం జరిగినది. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బహుమతులు అందుకున్న విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ఆగస్ట్ నెలలో పాఠశాలకు మిగిలిన విద్యార్థులు కూడా 100%హాజరు కావాలని, హాజరు శాతం ఎక్కువ ఉన్న విద్యార్థులకు ప్రతినెల బహుమతులు అందజేస్తారని విద్యార్థులకు తెలియజేశారు. బహుమతులు అందజేసిన డి వై ఈ ఓ మల్లారెడ్డికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో...

## జడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రజిత పథకాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఈ నెల 4వ తేదీ నుంచి ఐదు వరకు చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో మంచి



క్రీడా ప్రతిభను కనబరిచి ద్వితీయ స్థానాన్ని సాధించి, రజక పథకాలను సొంతం చేసుకున్నట్లు పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి తెలిపారు. జిల్లా జట్టు తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్.ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. జిల్లా స్థాయి తరఫున రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ అమృత, సి. అంజలి, ఎస్ అనిషా, వి వైశాలి, బి భవ్య, వి అంజలి, ఎస్ సఫియా, కే సరిత చిత్తూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, నెల్లూరు జట్లపై వరుసగా గెలుపొంది ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. క్రీడాకారులు మంచి ప్రతిభను ప్రదర్శించి అనంతపురం జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో శిక్షకులు రజిత పథకాలు రావడానికి ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. విద్యార్థులను హెచ్ఎం రాజేశ్వరి, పాఠశాల వ్యాయామ సహాయకులు సి వరుణ్ ప్రసాద్, రాఘవేంద్ర, అభినందించారు.

## 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం శ్రీనివాసరావు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఈనెల 9న నగరంలోని పాత ఊరులో ఉన్న గిరిజన భవన్ లో ఉదయం 10:30 గంటలకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఏం శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, గిరిజన నాయకులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని మతిస్థిమితం లేని మహిళ మృతి

**రూరల్ పోలీసులు కేసు నమోదు విచారణ.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** చిన్న జలాలపురం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతూ ఉండగా కొడిమి క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు వాడిని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

## పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ చుక్కల భూముల ప్రక్రియ వేగవంతం చేయాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

అర్జీదారులు సంతృప్తి పొందేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మంచి చేసేలా అధికారులు ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలోపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని అలాగేచెత్తసేకరించి తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ అంశంలో సంబం ధిత శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పౌరసరఫరా, అంశాలలో పురోగతిని సాధించాలని, క్షేత్రస్థాయిలోఉన్నతాసిల్దారులు, సి ఎస్ డి టి లు పిఎఫ్ షాపుల తనిఖీ తో పాటు నిత్యవసరసరుకులుసక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశించారు. గుంతకల్, ఉరవకొండ, బొమ్మనహాల్ , పామిడి ఎల్లనూరు ,యాడికి తదితర మండలాల్లో రీఓపెన్ కేసులు ఉన్నందున వాటిని సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలో ఉన్న అన్నదాత ఏజెన్సీ మరియు కాశి విశ్వేశ్వర ఆగ్రో ట్రేడర్స్ షాపులను మండలం వ్యవసాయ అధికారి డి లీనా వసుంధర, మరియు రెవిన్యూ సిబ్బంది సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ సుబ్బలక్ష్మి వారి బృందం ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీలో భాగంగా ముఖ్యంగా యూరియా డిఏపి మరియు కాంప్లెక్స్ ఎరువులను తనిఖీ చేయడం జరిగింది. ఫిజికల్ స్టాక్స్ లకు మిషన్ బ్యాలెన్నును వెరిఫై చేయడం జరిగింది. కాశి విశ్వేశ్వర ఆగ్రో ట్రేడర్స్ లందు అనుమతులు లేకుండా అమ్మకాలు చేస్తున్నందుకు గాను 4.095 మెట్రిక్ తన్నుల యూరియాను సుమారు దాని విలువ రూ.24,095లు ఉన్న సరుకులను నిలుపుదల చేయడం జరిగినది. అదేవిధంగా ఏ డీలర్ అయినా ఎరువుల ధరలను అధిక రేటుకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతులు లేని ఎరువులను అమ్మకాలు చేస్తే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేస్తూ సీజ్ చేయడం జరుగుతుందని, డీలర్లు వై లింగన్న మరియు లోకనాథ్ లను హెచ్చరించడం అయినది. మండలంలోని ఇతర డీలర్లు తెలియజేయడం ఏమనగా నాణ్యత కలిగిన, అనుమతులు కలిగిన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు అమ్మవలసిందిగా హెచ్చరించడం అయినది.



## అద్భుతాల కళా సృష్టి

# చేనేత రంగం

›› మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి అనంత జిల్లాలో 70 శాతం కుటుంబాలు చేనేత వృత్తిని నమ్ముకొని జీవనం సాగించే పరిస్థితి ఉండేది. పట్టు చీరను తయారు చేయడంలోనే కాదు డిజైనింగ్ లోను తమ మేధా సంపత్తికి ఎవరు సాటి రారని నిరూపించుకుంటూ వస్తున్నారు. అగ్గిపెట్టెలు ఒదిగే పట్టుచీర తయారు చేసిన నేతన్న తమ సృజనాత్మక తను జోడించి కాలానుగుణంగా ఎప్పటికప్పుడు మగువ మెచ్చేలా చీరలు తయారు చేయడంలోను అందులో అత్యద్భుతమైన డిజైనింగ్ లు తయారు చేస్తూ మార్కెట్లో తమ సత్తాను చాటుతూ వస్తున్నారు. అందుకే ధర్మవరం పట్టుచీర ప్రతిష్ట భారతదేశంలోనే కాదు ఎల్లలు దాటి ఖండాంతరాలకు వ్యాపించడం వెనుక నేతన్నల కృషి అంతా ఇంతా కాదు. దీంతో భారత ప్రభుత్వం ధర్మవరం పట్టుచీరకు భౌగోళిక గుర్తింపు కల్పించింది. తమ మేటి ప్రతిభతో ఎందరో మేధావులు జాతీయ నాయకులు, దేవుళ్లకు సమర్పించే పట్టు వస్త్రాలపై ప్రతిమలు తయారు చేయడమే కాదు ఎన్నో అద్భుతాలుగా దేశ వ్యాప్తంగా చాటుకున్న మయూర, గంధం పద్మా రవింద తదితర పట్టు చీరల డిజైనింగ్ ఇప్పటికీ పలువురి మగువల మదిలో నిలవడం వెనుక మన నేతన్నల అద్భుతాల సృష్టే. అంతటి విశిష్టత గల చేనేత రంగం పాలకులు నిర్లక్ష్యం కారణంగా మసకబారిందని చెప్పొచ్చు.

### అద్భుతాలకు కేరాఫ్ చేనేత రంగం...

పట్టుచీరలు తయారీలో ప్రధానంగా ధర్మవరం నేతన్నలు అద్భుతాలకు కేరాఫ్ గా నిలుస్తున్నారు. మగువకు మెచ్చేలా తయారు చేయడానికి నేతన్నలు డిజైనింగ్ లో తమ సృజనాత్మకతను జోడించి అబ్బురుపరిచేలా చీరలు తయారు చేయడంలో తమ సత్తాను చాటుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిగే శుభ కార్యక్రమాలు దేవాలయాలలో జరిగే జాతరక ధర్మవరం పట్టు వస్త్రాన్ని స్వయంగా నియించుకునేందుకు అమితాశక్తిని చూపడం వెనుక ధర్మవరం చేనేత కళా నైపుణ్యానికి నిదర్శనం. దీంతో ఏ రాష్ట్రానికి వెళ్లిన ధర్మవరం అంటేనే పట్టుచీరా అంటూ వారే గుర్తు చేయడం మన నేతన్నల పనితీరుకు నిదర్శనం. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు చేనేత వృత్తి ద్వారా పరోక్షంగా ప్రత్యక్షంగా ఆధారపడి కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి ఉంది.

### ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం ఎందుకు జరుపుకుంటామంటే?

1905 నుంచి భారత దేశంలో తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించడానికి బ్రిటిష్ వారు తయారు చేసిన వస్తువులను బహిష్కరించాలని ప్రారంభించబడిన స్వదేశీ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తూ వచ్చారు. అందుకు భారత్లో చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తూ గౌరవించాలని మన వస్త్రాలను వాటి గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ 2017 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన చేనేత సదస్సులో చేనేత దినోత్సవాన్ని ప్రకటించారు. భారత్ లోగోను ఆవిష్కరించడంతో ప్రతి ఏడాది ఆగస్టు 7న చేనేత దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది.



### పరిశ్రమ మనుగడ సాధించాలంటే కార్మికులకు పనులు కల్పించాలి..



జింక చలపతి, వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

చేనేత పరిశ్రమ మునుపటిలా మను గడ సాధించాలంటే ప్రభుత్వ మే పనులు కల్పించేలా చర్యలు తీసుకో వాలి. ప్రధానంగా పవర్ లూమ్స్ ను పూర్తిగా అరికట్టి సబ్సిడీపై వార్పు సప్పురి అందించి ప్రతి నేత న్నకు కూలి రూపంలో గిట్టుబాటు ధర వచ్చేలా చొరవచూపాలి. నేతన్న నేస్తం కింద రూ 24,000 అందించాలి. ప్రతి కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించి కూలి తగ్గకుండా చూడాలి.

### ధర్మవరం పట్టుచీరకు భలే గిరాకీ....

ధర్మవరం నేతన్నలు తాము నేసిన పట్టు చీరను కొనుగోలు చేయడానికి మగువలు అమితాశక్తిని కనపరుస్తారు. మార్కెట్లో మంచి గిరాకీ ఉండడానికి కారణం కాలానుగుణంగా మార్పును బట్టి కొత్త కొత్త డిజైన్లను జోడించి అద్భుతంగా డిజైనింగ్ పొందపరచడం వల్ల ధర్మవరం పట్టుచీర ఏ రాష్ట్రానికి తీసుకెళ్లి మగువలు అట్లే పసిగట్టగలుగుతున్నారంటే ధర్మవరం నేతన్నల ప్రత్యేకతకు నిలువుటద్దంగా నిలుస్తోంది. ప్రధానంగా ధర్మవరం పట్టుచీరల ను సూరత్, పూణే, ముంబై, హైదరాబాద్, విజయవాడ, చెన్నై, తంజావూరు, కోయంబత్తూర్, తదితర ప్రాంతాలలో భారీ ఎత్తున క్రయవిక్రయాలు జరుగుతున్నాయి.

### పాలకుల నిర్లక్ష్యం ఛిద్రమైన పరిశ్రమ..

ఒకప్పుడు చేనేత పరిశ్రమ మూడు పువ్వుల ఆరు కాయలుగా విరాజిల్లేది. రాష్ట్రంలో లక్ష కుటుంబాలు పరిశ్రమపై సమృద్ధిగా ఆధారపడి జీవనం సాగించే పరిస్థితి. అందులోనూ ఉమ్మడి అనంత జిల్లాలో దాదాపు 75 వేల కుటుంబాలు ఆ వృత్తినే జీవనాధారంగా చేసుకొని ఈ వృత్తి ద్వారా ఎటువంటి డోకా లేదు అన్నంత ధీమాలో ఉండేవారు. అన్ని కులాలు మతాలు వారు సైతం పోటీపడి చేనేత వృత్తిలోకి ప్రవేశించారు. ప్రతినెలా దాదాపు రూ.1000 నుంచి రూ.2500 కోట్లు టర్నోవర్ జరిగిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అటువంటి పరిశ్రమ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పవర్లూమ్ ప్రవేశం తో ఒక్కసారిగా నేతన్నలకు కష్టాలు, కన్నీరు వెంటాడుతూనే ఉన్నాయి. దీంతో 15 సంవత్సరాలకు మునుపు ఉమ్మడి అనంత జిల్లాలో 50వేల పైగా ఉన్న మగ్గాలు కాస్త పదివేల లోపు పడిపోయాయి అంటే చేనేత పరిశ్రమ ఎంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుందో చెప్పకనే తెలుస్తోంది. నేతన్నలకు ఈ రంగం ద్వారా గిట్టుబాటు లేక అప్పులు చేసి పలువురు ఆత్మహత్యల వైపు చూడగా ఎందరో ఈ వృత్తిని వదిలేసి ప్రత్యామ్నాయం వైపు వెళ్లే పరిస్థితి ఏర్పడింది.

### కుదేలైన టెస్టింగ్ రీలింగ్ యూనిట్లు... : సుబ్రహ్మణ్యం



చేనేత రంగం అభివృద్ధి చెందుతుందా? లేదా ? అనడానికి ట్విస్టింగ్ రీలింగ్ ద్వారా డిమాండ్ చెబుతుంది. ప్రస్తుతం ట్విస్టింగ్ రీలింగ్ పూర్తిగా మూత పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి అనంత జిల్లాలో 300 దాకా రీలింగ్ యూనిట్లుండగా అందులో ధర్మవరంలో వందకు పైగా ఉండేవి. ప్రస్తుతం 12 యూనిట్లకు పడిపోవడం చేనేత రంగం ఏ స్థాయిలో చేరుకుందో చెప్పకనే తెలుస్తోంది. ఈ రంగానికి సరైన ప్రోత్సాహం లేక మూత పడిపోతున్నాయి. యూనిట్లకు ప్రభుత్వం ప్రోత్సాహం కింద కేజీ రేషన్ దారం తీయగా ప్రభుత్వం నుంచి 1.30 పైసలు చొప్పున ఇన్సెంటు రూపంలో ప్రభుత్వం అందిస్తోంది. గత ఐదు సంవత్సరాలుగా ఇన్సెంటివ్ అందక రీలింగ్ అండ్ ట్విస్టింగ్ యజమానులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. రంగుల అద్దకందారులు కూడా పనులు లేక ధర్మవరం లోనే దా దాపు 50 మంది దాకా అద్దకందారు లు ఫ్యాక్టరీలను వదిలేసి భవన కార్మికులు లేదా మరో వృత్తిపై వెళ్లిపోయారు.

### చేనేత పరిశ్రమను బతికించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే...


వెంకట్ నారాయణ చేనేత నాయకులు



కళకళలాడుతున్న చేనేత పరిశ్రమ కాకావికలం కావడానికి కారకులు పాలకులేనన్నారు. దీంతో చేనేత రంగం పూర్తిగా నిర్వీరమైపోయి. భవిష్యత్తులో మగ్గం కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతూ ఉండడం బాధాకరం. నానాటికి దిగజారిపోతున్న పరిశ్రమను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఎంతైనా ఉంది. చేనేత క్లస్టర్లు చేపట్టడం ద్వారా ఫలితం శూన్యమని ప్రతి కార్మికునికి పని కల్పించడంతోపాటు నిరుద్యోగ భృతి కింద ప్రతినెల కార్మికుల్ని ఆదుకోవాలి. అదే పరిస్థితిలో పవర్ లూమ్స్ ను పూర్తిగా అరికట్టినప్పుడే చేనేత మనుగడ సాధ్యం.

---

## నేడు అవధూత సంజప్ప తాత బ్రహ్మ రథోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోపిడి గ్రామంలో కొలువై గ్రామస్తుల పూజలందుకుంటున్న అవధూత సంజప్ప తాత బ్రహ్మ రథోత్సవం నేడు ( గురువారం) నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. బుధవారం రథోత్సవ నిర్వహణకు సంబంధించిన వివరాలను ఉత్సవ కమిటీ ప్రతినిధులు విలేకరులకు తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం శ్రావణ శుద్ధ త్రయోదశి 2025 ఆగస్టు 7వ తేదీ గురువారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ, గణపతి పూజ, స్వస్తి పుణ్యహావాచనము, పంచగవ్యప్రాసన, రిత్విగ్వరుణము, నవగ్రహ పూజ, కలశ స్థాపన, అవధూత శ్రీ సంజప్ప తాతకు పంచామృతాభిషేకాలు, శాంతి హోమం, అనంతరం ఉదయం 10.31 ని.మిలకు కుష్మాండబలి, పూర్ణహుతి, తదుపరి మడుగు రథోత్సవం, మంత్రపుష్పం, మహా మంగళ హారతి, తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ ఉండునని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు అవధూత శ్రీ సంజప్ప తాత బ్రహ్మ రథోత్సవం జరగనున్నట్లు తెలిపారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని యావన్మంది భక్తజనానికి నేడు అన్నదాన సంతర్పణ నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కీర్తిశేషులు టి జి ఆదినారాయణ భార్య జయలక్ష్మి జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు రథోత్సవ నిర్వహణకు దాతలుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. యావన్మంది ప్రజలు ఈ దైవక కార్యక్రమంలో పాల్గొని సంజప్ప తాత కృపను పొందాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

---

## విశ్వాసమే శ్వాసగా.. తిరిగిరాని లోకాలకు తోడుగా.

### కుక్కపిల్లతో,పాటు పెంచిన యువకుడు కూడా కుక్క మీద ప్రేమతో నెల రోజుల్లో గుండెపోటుతో మృతి.



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఉరవకొండ, నగరంలో గోదిని హరీష్(28) తండ్రి పేరు గోదిని సూర్యనారాయణ ఆర్టీసీలో మెకానిక్ గా పదవి విరమణ చేశారు. స్నూపీ ఓ చిన్న కుక్కపిల్ల. అందరికీ అదంటే ప్రాణం. నిద్రలేచింది మొదలు పడుకునే వరకు దాంతో కాసేపు ఆడుకుంటే అందరికీ ఊరట. అలాంటి చిట్టి శునకం అకాల మృత్యు పాలయ్యింది. ఆ బాధ కుటుంబానికి ఒకింత భరించలేని అంశం. ఇంట్లో ఉన్న హరీష్, ఆవేదనకు లోనయ్యాడు. శోకసముద్రంలో మునిగిపోయాడు, ఎవరికైనా మరణం తప్పదని దాని ఆత్మకు శాంతి చేకూరాలని మనుషులకు చేసినట్లే 11 రోజుల తిథి కార్యాలు ముగించారు. సరిగ్గా పశ్చిమ( 30)రోజుల కు హరీష్ ఏదో దిగులుకు లోనయ్యాడు. విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్లి .. వెలుపలికి వచ్చిన కాసేపటికి గుండె పట్టుకుని కుప్పకూలాడు. ఇప్పుడు ఆ ఇంటిని రెండు బాధలు చిదిమి కన్నీరు మున్నేరు అయ్యేలా చేశాయి.

---




## ఎరువులు, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

### పాల్తూరు, హావలిగి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

విడపనకల్, మేజర్ న్యూస్ : రైతులు అధిక దిగుబడుల సాధనకు ఎరువుల వినియోగం, యాజమాన్య పద్ధతులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. బుధవారం మండలంలోని పాల్తూరు, హావలిగి గ్రామాల్లో ఏవో హెచ్ పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎరువుల వినియోగం, పంటల సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి, పంటలో ఎరువుల వినియోగం, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాసనాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు కుల్లాయి నాయక్, నరసమ్మ, ఎంపీఈవో మెర్సి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కల్లూరు, కొండూరు గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కల్లూరు, కొండూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి డి.శ్రీ లత నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ఈ-పంటల నమోదు అందరూ తప్పకుండా చేసుకోవాలని,ప్రభుత్వం ద్వారా అమలు చేసే ప్రతి పథకానికి ఈ-పంట యందు నమోదు కాబడిన రైతుల వివరాలు ప్రామాణికం అని ఈ-పంట యందు నమోదు కానీ రైతు లకు ఎటువంటి పథకాలు వర్తించవని తెలియచేసారు. వేరుశనగ, మొక్క జొన్న పంటల యందు యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అలాగే ఖరీఫ్ 2025 కి సంబంధించి ఇన్సూ రెన్సు రైతులు చెల్లించే విధానం ఉపయో గాలు, సూక్ష్మ పోషకాల ముఖ్యత్వము, అలాగే ఆర్ఎస్ కె సిబ్బందికి ఎరు వులు పురుగు మందులు రైతులకు అందు బాటులో ఉండేలా చూడాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సెరికల్చర్ ఎస్ఓ మాట్లాడుతూ మల్బరీ షెడ్స్, తోటల పెంపకము గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ సిద్దు వ్యవసాయ విస్తరణ అధికారి జి.ఆర్. అమరేష్ రెడ్డి ఇన్సూ రెన్సు కంపెనీ ప్రతినిదులు, వి ఎస్ ఏ, వీహెచ్ఎ, జెడ్ బి ఎం ఎఫ్, సిబ్బంది, నాయ కులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జెవివి నగర నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:జన విజ్ఞాన వేదిక నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్ సమక్షంలో ఎంపిక చేసినట్లు ఎన్నికల పరిశీలకులు సాకే భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మొత్తం 25 మంది సభ్యులతో ఈ నూతన కమిటీ ఎన్నిక అయిందని అన్నారు.వీరిలో నగర అధ్యక్షులుగా కె.ఎన్.ఎస్ ప్రసాద్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా సాకే. తిరుపాల్,కోశాధికారిగా ఎం.రామిరెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ పి.ప్రసూన,ఎస్.గాంగేనాయక్,అర్జున్ నాయక్, కె.వీరరాజు, జి.ముత్యాలన్న కార్యదర్శులుగా వై.రామకృష్ణ,ఎ.ప్రసాద్, కె.నాగరత్నమ్మ, ఎం.శశికళ కె.తిప్పేస్వామి, 10 మంది కమిటీ సభ్యులుగా ఎంపిక చేసినట్లు ఆయన తెలియజేశారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం లో కంప్యూటర్ అప్లికేషన్, మ్యాథమెటిక్స్ (నాన్ శాంక్షన్ పోస్ట్) సబ్జెక్టులు బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్. మక్బుల్ హుస్సేన్ ప్రకటనలో తెలియజేశారు ఆయన మాట్లాడుతూ. ఆ సబ్జెక్టులకు సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 శాతం మార్కులతో ఉత్తీనులై ఉండాలి. సెట్ నెట్ పి.హెచ్.డి. ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఆగస్టు 12వ తేదీ ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుంది. కావున ఆసక్తి ఉన్నవారు ఇంటర్వ్యూకి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలియజేయడమైనది. ఆగస్టు 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల దరఖాస్తులను కళాశాల ఆఫీసు లో అందజేయవలెను.

## గ్రామాల అభివృద్ధి ప్రధాని మోడీతోనే సాధ్యం..

### - బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : దేశ అభివృద్ధి , గ్రామాల అభివృద్ధి బిజెపి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందని శింగనమల మండలంలోని కొరివిపల్లి, జూలాకాలువ గ్రామాలలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు ఓబిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టాక దేశంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుక వచ్చారని తెలిపారు.దేశ వ్యాప్తంగా రేషన్ కార్డు దారులందరికి ఉచిత బియ్యం అందిస్తున్నారని తెలియజేశారు.ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలియజేశారు.మోడీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబులేష్ యాదవ్, మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,గుజ్జల యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయాన్ని పరిశీలించిన వెలుగు పిడి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి రైతు ఉత్ప త్తి దారుల సంఘం కార్యాలయాన్ని బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా వెలుగు పీడీ నరసయ్య పరిశీలించారు. అధ్యక్షు లు తోట సరోజమ్మ స్వాగతం పలికారు. ఎఫ్‌పిఓ పని పనితీరుతోపాటు పంటల సాగు విధా నం, వ్యవసాయం లో ప్రస్తుతం ఎలాంటి పంటలు పండి స్తు న్నారు. పలు అంశా లను బీడీఓ నెంబర్లను అడిగితెలుసుకున్నారు. అనంతరం నూత నంగా నిర్మించిన రైతు ఉత్పత్తిదారుల సంఘం కలెక్షన్ సెంటర్ ను పరిశీ లించారు.ఈ కార్య క్రమంలోవిజయనగరం జిల్లా పిడి శ్రీనివాస్ పణి, ప్రాజెక్ట్ మేనేజర్ రామ్మోహన్, ఒడిసి క్లస్టర్ ఏరియా కోఆ ర్డినేటర్ రవీంద్ర, ఏపీఎం జయంతి, గోపినాథ్, నరసింహ, రమణప్ప, బాబ్జాన్, ప్రవీణ్, భాస్కర్, నాగార్జున, జహారబీ, పెద్దక్క రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే చిన్నారులకు పౌష్టికాహారం : సూపర్వైజర్



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : చిన్నారులకు తల్లిపాలకు మించిన పౌష్టికాహారం ఏదీ. లేదని సూపర్వైజర్ జ్యోతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం గుమ్మగట్ట మండలం గుమ్మగట్ట గ్రామంలో 3 అంగ న్వాడి కేంద్రం నందు తల్లిపాల వరోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అంగన్వాడి పరిధిలోని పలువురు తల్లులు వారి పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్యోతి మాట్లా డుతూ సాధారణంగా చంటి పిల్లలకు పాలు ఇవ్వడం కోసం నేటి తరం తల్లులు ఆసక్తి చూపకపోవడం జరుగుతోందన్నారు. అయితే ఇది ఏమాత్రం అటు తల్లికి ఇటు చంటి పిల్లలకు ఇరు వురికి కూడా నష్టదాయకమే అన్నారు. వాస్తవానికి మహిళలు ప్రసవం అనంతరం తమ ఆరోగ్యం, అదే విధంగా అందాన్ని దృష్టిలో పెట్టుకొని, తమ చంటి పిల్లలకు పోత పాలు పట్టడం జరుగుతోందని ఇది ఎంత మాత్రం ఆమో దయోగ్యంకాదన్నారు. చంటి పిల్లలకు తల్లి ముర్రుపాలు మొదులుకొని, సుమారు ఏడాది పాటు తల్లి పాలు ఇవ్వడం వలన చంటి పిల్లల ఆరోగ్యం తో పాటు ఏమాత్రం డోకా లేకుండా ఉంటుందన్నారు. పోత పాలు వలన చంటి పిల్లలు ఆరోగ్యం దెబ్బతిని, వారికి పాలు ఇవ్వనందుకు తల్లుల ఆరోగ్యం కూడా దెబ్బ తినే ప్రమాదం ఉందనే విష యాన్ని గుర్తుంచుకో వాలన్నారు. ఇలాంటి విషయాలను తెలియ జేయడం కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి, చంటి పిల్లలకు అదేవిధంగా తల్లులకు ఇంకా యువతులకు పౌష్టి కాహారం అందించడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున ఈ విషయంలో అంగన్వాడీ కేంద్రం లోని కార్యకర్త, ఆయాల సేవలను వినియోగించుకుని ప్రతి తల్లి వారి పిల్లలను ఆరోగ్యం గానూ ఆనందక రంగాను ఉండేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంద న్నారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సజీవనం చేసుకోవాలని సూపర్వైజర్ సూచించారు. కార్య క్రమంలో మంజుల, చంద్రకళ, కామాక్షి, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ వర్కర్లు కార్యకర్తలు, పలువురు తల్లులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి..

### - మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ అనుబంధ సంస్థ అయిన నిగమా ఫౌండేషన్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎస్.ఎస్.బి.ఎన్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్, కే హేచ్ మైండ్ కేర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎస్.ఎస్.బి.ఎన్ లో యువత కు మత్తుపదార్థాల నివారణ, మరియు మొబైల్ అడిక్షన్, ఇంటర్నెట్ అడిక్షన్ పై యువత కు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. సరిత, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, మానసిక వైద్య నిపుణులు డా. గరుగు బాలాజీ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏం బాబా ఫక్రుద్దీన్, సైకాలజిస్ట్ సుప్రియ, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జయ మారుతి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలో యువత అంతా మాదక ద్రవ్యాలకు, సెల్ ఫోన్ కి బానిస అయ్యి బంగారం లాంటి భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారు అని పేర్కొన్నారు. ఇందులో బాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ పరివర్తన్ అనే నినాదం తో యువత కు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే యువత మొబైల్ ఫోన్ కు అలాగే సామాజిక మాధ్యమాలకు ఎక్కువగా బానిస కాకుండా ఉండాలి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బాగంగా మాదక ద్రవ్యాల పై అవగాహన పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు కార్తీక్ , వంశీ, అధ్యాపకులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన




కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో బైరాపురం గ్రామంలో క్షయ వ్యాధిపై డిటిసి సూపర్వైజర్ అబిద్ భాషా ఆధ్వర్యంలో బుధవారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు. క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలని, ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడం, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయం, సాయంత్రం జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగిం చడము మొదలగు లక్షణాలుంటే వెంటనే వైద్యులను వెంటనే సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము తోపాటు పౌష్టికారము కొరకు రూ. 6 వేలు ఇస్తారని, క్షయవ్యాధి వారితో పాటు సన్ని హితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు చేయుదురని , పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు శైలజ ,ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న యూరియా

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని రైల్వే వేగన్లకు చేరుకున్న యూరియా, ఎరువులను ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ బుధవారం పరిశీలించారు. ఎస్పీఐసీ చెందిన యూరియా 754 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 407 మెట్రిక్ టన్నులు, 20:20:0:13 ఎరువు 410 మెట్రిక్ టన్నులు జిల్లాకు వచ్చాయని వీడియో తెలిపారు. ఇందులో యూరియ ప్రైవేటు డీలర్లకు 402 టన్నులు, మార్క్ ఫెడ్ కు 352 టన్నులు కేటాయింపుల మేరకు సరఫరా చేయనున్నట్లు ఆయన తెలిపారు.



## బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వినాయక నగర్ లో నివాసముండే రవి (40)గుత్తి రోడ్లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకా లంగా చేసిన అప్పు తీర్చలేక ఇబ్బంది పడుతూ లోలోన మధన పడుతూ ఉండేవాడు, నిన్నటి దినం అప్పులు తీర్చలేనని ఆవేదన చెంది తన భార్యకు ఫోన్ చేసి బ్యాంకులో ఉన్నానని బాధ తప్ప హృదయంతో మాట్లాడాడు తర్వాత బాత్రూంలో ఉరివేసుకొని ఆత్మహత్య , చేసుకున్నాడు. బ్యాంకు ఉద్యోగుల ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు తన భర్త గత కొన్ని రోజులుగా అప్పులు తీర్చలేక, మదనపడుతున్నాడని తాను చనిపోతే పిల్లలను బాగా చూసుకోవాలని కొన్నిసార్లు చెప్పినట్లు, రవి భార్య పోలీసులకు తెలియజేసింది. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలియజేశారు బాడిని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

### నేడు జాతీయ

# చేనేత దినోత్సవం

- నేతన్న విగ్రహం వద్ద ఘనంగా ఏర్పాట్లు
- హాజరుకానున్న మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ చేతన్, పరిటాల శ్రీరామ్



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని కదిరి గేట్ వద్ద ఉన్న నేతన్న విగ్రహం సమీపంలో జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, కలెక్టర్ టీ.ఎస్. చేతన్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ లు హాజరవుతారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను మంత్రి నియోజకవర్గ ఇన్ఛార్జ్ హరీష్ బాబు, ఆర్డీఓ మహేష్, తహసిల్దార్ సురేష్ లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం మరియు రాష్ట్రం కట్టుబడి ఉందని, నేతన్నల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులో ఉన్నాయని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం చేనేతకు గల ఖ్యాతిని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో స్థానిక నేతన్నలు, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని హరీష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తాసిల్దార్ సురేష్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, గంగాధర, వీఆర్వో రవి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కోసం ధర్మవరంలో సక్షమ్ సేవా కేంద్రం

- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



**శ్రీ సత్యసాయిజిల్లా మేజర్ న్యూస్ ప్రతినిధి:** దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సక్షమ్ సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు . ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం తలపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ు ఇలాంటి సేవా కేంద్రాలు దివ్యాంగుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో, వారి జీవితాల్లో స్వావలంబన కోసం ఓ గొప్ప మార్గాన్ని అందిస్తున్నాయి. మానవీయతకు నిలువెత్తు నిదర్శనంగా, కేంద్ర ప్రభుత్వం సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ సబ్కా ప్రయాస్ నినాదానికి అనుగుణంగా ఈ కేంద్రం దివ్యాంగుల సేవలో కొనసాగుతుంది. మనం అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చెందాలంటే, అందరికీ సమాన అవకాశాలు, అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. ఇదే ఉద్దేశంతో ఈ కేంద్రం ప్రారంభించాం అని తెలిపారు. అలాగే ఈ కేంద్రం ద్వారా అందించబడే ప్రధాన సేవలు శారీరక, మానసిక, శ్రవణ, దృష్టి లోపాలు ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డుల నమోదు మరియు గుర్తింపు సేవలు, సహాయ ఉపకరణాల పంపిణీ %-% వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, వాకింగ్ స్టిక్స్, మొదలైనవి, టెట్, డీఎస్సీ, యూపీఎస్సీ, ఏపీపీఎస్సీ వంటి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు అవసరమైన దివ్యాంగులకు హాస్టల్ వసతి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ జిల్లా సహ కార్యవహా శరత్ జీ, సక్షమ్ జిల్లా కన్వీనర్ పవన్ కుమార్, డాక్టర్ సుబ్బారావు, హిందూపురం సక్షమ్ కేంద్ర ప్రతినిధి శైలేంద్ర, సుధాకర్, లలిత తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం, సదరు నేతలు కేంద్రం లోని సదుపాయాలను సందర్శించి సేవలపై ప్రశంసలు వెల్లడించారు.

## ఆత్మ సౌజన్యంతో ఎరువుల యాజమాన్యంపై శిక్షణ శిబిరం



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలం లో పిన్నదరి , ఏకపాదం పల్లి గ్రామలలో బుధవారం రైతు సేవా కేంద్రల లో ఆత్మ వారి సౌజన్యం తో ఎరువుల యాజమాన్యం పై శిక్షణ శిబిరం నిర్వహించి భూసార పరీక్షల పై రైతులకు అవగాహన కలిగించి నత్రజని,భాస్వరం, పొటాషియం,మరియు సూక్ష్మ స్థూల పోషకాల యాజమాన్యం భూసార పరీక్షల సిఫారసు మేరకుచేసుకున్నట్లైతే తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు సాధించవచ్చు అని తేలియచేస్తూ, సాగు ఖర్చును తగ్గించు కోవచ్చు అని మండల వ్యవసాయ అధికారి వారు శేఖర్ నాయక్ తెలియజేసారు నేల పొడిగా వున్నప్పుడు రైతు సోదరులు ,అధికారుల సహకారం తో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షా కేంద్రానికి పంపి పరీక్షలు నిర్వహించి భూ ఆరోగ్య కార్డులను రైతులకు అందజేయడం జరుగుతుంది. ఈ పథకాన్ని రైతు సోదరులు వినియో గించాలి ,ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నిడిగల్లు భూషణ రైతులు సిబ్బంది పాలుగొన్నారు.

## పంటల బీమా తప్పనిసరిగా చేసుకోవాలి

- ఏవో వెంకట కుమార్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** పంటల సాగు పై బ్యాంకులో రుణం తీసుకున్న, తీసుకొని రైతులు తప్పనిసరిగా పంటల భీమా ప్రీమియం చెల్లించాలని ఏవో వెంకట్ కుమార్ సూచించారు.బుధవారం అనంతపురం రూరల్ మండలం ఆటుకులపల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ఏ వెంకట కుమార్ మాట్లాడుతూ వేరుశనగ, కంది ,టమోట తదితర పంటలు సాగుచేసిన రైతులు బ్యాంకులలో రుణం తీసుకున్న రైతులు ఈనెల 13వ తేదీలో లోపు, బ్యాంకులో రుణం తీసుకోని రైతులు ఈ నెల 30వ తేదీలోపు ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అనంతరం ఆటుకులపల్లి ఆకుతోటపల్లి గ్రామాలలో వేసిన పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఏవో వెంకట కుమార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సాగు చేసిన పంటలు, కంది, వేరుశనగ ,ఆముదం, మొక్కజొన్న పంటలలో ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. వర్షాధార పంటలలో ఎకరాకు ఒక బస్తా 20:20:0:13 కానీ 10:26:26 కానీ వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణాధికారి మురళీకృష్ణ, గ్రామ రైతులు,టీడీపీ నాయకులు ఆకుతోటపల్లి రాగే మురళి,చిన్ని కృష్ణ,రాజేంద్ర, వెంకట్ రాముడు మాధవయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డిటిని వెంటనే పునరుద్ధరించండి..

-రామగిరి తహసిల్దార్ కు వినతి పత్రం..



**రామగిరి మేజర్ న్యూస్** కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ ని రద్దుచేసి మూడు సంవత్సరాలవుతుంది విదేశీ నిధులను సేకరించడానికి అవకాశం లేకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కావున ఆర్డి టిని తిరిగి పునరుద్ధరించడానికి బుధవారం రామగిరి మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు ర్యాలీని చేపట్టారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ వెంటనే ఆర్డిటి సేవలను పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి పల్లి ప్రసాద్ ఓబులేసు శీను మారుతి కుమార్ బాబు ముత్యాలు కిష్టప్ప నరేష్ తిప్పన్న రామంజి తదితరులు పాల్గొన్నారు.

## గంతిమర్రిలో మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమం



**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలతో మమేకమైతు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తూ ఉంది. ఇటీవల గ్రామాలలో ప్రజల సమస్యలను నేరుగా పరిష్క రించడానికి మీ సమస్య.. మా బాధ్య త అనే కార్యక్రమాన్ని ప్రారం భిం చడం జరిగింది. బుధవారం రామ గిరి మండలం గంతి మర్రి గ్రామంలో మీ సమస్య– మా బాధ్యత కార్యక్రమాన్ని రామగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గంతి మర్రి గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలను విన్నవించుకున్నారు. మీ సమస్య మా బాధ్యత కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రామగిరి మండలం సింగిల్ విండో అధ్యక్షులు ముత్యాలు ,రామగిరి మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, తెలుగు యువత అధ్యక్షులు బ్రహ్మ, తెలుగు యువ నాయకుడు మారుతి ప్రసాద్, గంతి మర్రి బాలరాజు, కలికివాండ్లపల్లి నారాయణస్వామి, మాధవరెడ్డి ,ఈశ్వరయ్య, అక్కులప్ప ,పేరూరు డ్యామ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారంపై చర్చ



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండలంలో ముంపు గ్రామాలైన చిన్నచిగురు మరిమే కలపల్లి గ్రామంలో బుధవారం అధికారులు గ్రామస్తులతో చర్చించారు . ఈ సందర్భంగా వేసవి కాలంలో తాగు నీటి సమస్య అధికంగా ఉంటుందని ఇళ్ల కు పంపిణీ చేయడానికి వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని వారు గతంలో మంత్రి సత్య కుమార్ కి వినతి పత్రం అందించారని అధికారులు తెలిపారు. అయితే మంత్రి మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యుఎస్ ఈ ఈ విజయభాస్కర్, డి ఈ శాంతన్న, ఎ ఈ పర్వీన్ చిన్నచిగుళ్లరేవు మరిమేకలపల్లి గ్రామాలకు వెళ్లి గ్రామస్తులతో తాగునీటి సమస్యలపై చర్చించారు ప్రస్తుతం వారికి నీటి సమస్య అంత ఇబ్బందిగా లేకపోయినా బోరు ద్వారా డైరెక్ట్ ఇళ్లకు సప్లై అవుతుందని అయితే వేసవిలో తాగునీటి సమస్య ఎక్కువ అవుతుంది అందున వారు తాగునీటి ట్యాంక్ ఏర్పాటు చేయడానికి పరిశీలన చేసి వారికి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని అధికారులు తెలిపారు.

## టిడిపి నేత సాకే జయరాముడు జన్మదిన వేడుకలు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత సాకే జయరాముడు జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక తెదేపా యువ నాయకులు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ముందుగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కృష్ణ , తెలుగు యువత మండల నాయకులు సాకే అనిల్ ఆధ్వర్యంలో సాకే జయరాముడని ఘనంగా గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సాకే నారాయణస్వామి ,జూటూరు రామకృష్ణ , ఆదినారాయణ ,స్వర్ణక్క ,రాము ,సీనా నాగేంద్ర తదితర తెదేపా నాయకులు శ్రేయో భిలాషులు పాల్గొన్నారు,

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా జ్యోతి జయశ్రీ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్త చెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పుట్టపర్తి కి చెందిన జ్యోతి ప్రసాద్ భార్య జ్యోతి జయశ్రీని ఎంపిక చేశారు . కూటమి ప్రభుత్వంలో అందరికీ సముచిత న్యాయం చేయడానికి జ్యోతి జయశ్రీని ఎంపిక చేశారు. ఎన్నికైన జ్యోతి జయశ్రీనీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ని జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా అధ్యక్షులకు దుశాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతి జయశ్రీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అవకాశం కల్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డికి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కి, జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బుక్కపట్నం చెరువు కాలువల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టిన జనసేన నాయకులు

### – వ్యవసాయానికి పుష్కలంగా నీరు అందిస్తాం పత్తి చంద్రశేఖర్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం చెరువు కింద ఉన్న కాలువలను పూడిక తీసే కార్యక్రమాన్ని పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు , సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు సంజీవరాయుడు చే బుక్కపట్నం చెరువు కాలువ పూడికలు తీసివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు ప్రజలు , రైతులు బుక్కపట్నం చెరువు కింద కాలువలు తీయడం ద్వారా వ్యవసాయానికి నీరు పుష్కలంగా లభించేందుకు కాలువతీత పనులను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. రాబోవు కాలంలో మరింత అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం ద్వారా చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జనసేన మార్కెటింగ్ చైర్మన్ పూల శివప్రసాద్ టిడిపి మండల అధ్యక్షుడు మల్రెడ్డి సింగల్ విండో చైర్మన్ చెన్న కృష్ణ జనసేన నాయకులు దాసరి శ్రీనివాసులు, పూల వెంకటేష్ , టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు

## జాతీయ క్రీడా పోటీలకు అర్హత సాధించిన జవహర్ నవోదయ పాఠశాల విద్యార్థులు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జవహర్ నవోదయ పాఠశాల నద్దు దాదాపు 20 మంది విద్యార్థులు జాతీయ క్రీడా పోటీలకు అర్హత సాధించారు. ఇందులో భాగంగా జూడోలో సింధు లాస్య, యశ స్విని, అక్షర, శ్రీవాణి, హర్షిక, క్రికెట్ విభాగంలో వి. హేమలత, వినూత్న, భువనేశ్వరి, దక్షిత, శ్రీ సాయి, ప్రకాష్ యోగా విభాగంలో చరణ్ స్వామి, ఖో ఖో విభాగంలో సింహాద్రి, బాల్ గేమ్స్ విభాగంలో భవ్య, శ్రీ జయ, దీపిక, హ్యాండ్ బాల్ ఎం.జ్యోతిష్, బాస్కెట్బాల్ విభాగం లో అర్హత సాధించారు. వీరందరూ జాతీయస్థాయి క్రీడా విభాగాలకు అర్హత సాధించినట్లు జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు, 20 మంది విద్యార్థులు జాతీయ స్థాయి సాధించడం నవోదయ పాఠశాలకు సరికొత్త విజయం జాతీయస్థాయిలో కూడా క్రీడల్లో ప్రతిభ చూపించాలని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు ముద్దు.. పోతపాలు వద్దు



నల్లమాడ, మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక వెలుగు కార్యాలయం నందు తల్లిపాల వారోత్సవం సమావేశం సూప ర్వైజర్ సత్యవతి తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్ట్ నెల ఒకటి నుండి 7 తేదీ వరకు ఈ వారోత్స వాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. వారు మాట్లా డుతూ తల్లిపాలు బిడ్డలకు పట్టించడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని అంగ న్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీల మహిళలకు తెలియజేసి పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాపించడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలియజే యాలన్నారు. డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు తల్లిపాలు పట్టించడం వలన బిడ్డలకు ఆరోగ్య కరంగా ఉండడం తోపాటు వ్యాధి నిరోధక శక్తి కూడా ఉంటుందన్నారు. తల్లి పాలలో అనేక పోషక విలువలు కలిగిన విటమిన్స్ ఉంటా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర, వెలుగు ఏపిఎమ్ గోపాల్, సెక్టార్ లీడర్ రంగమ్మ, కమలమ్మ, పద్మావతి, అరుణమ్మ, లక్ష్మీదేవి గంగాదేవి, రామాం జనమ్మ, నాగేశ్వరి, రమణమ్మ, కార్యకర్తలు, ఆయాలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## ఈద్గా అభివృద్ధిపై ముస్లిం మత పెద్దలతో చర్చించిన ఎమ్మెల్యే




కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో ఈద్గా మైదానం అభి వృద్ధి పై బుధవారం పుర్కానియా మదరసాలో ముస్లిం మత పెద్దలు, కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈద్గా మైదానం అభివృద్ధితో పాటు కబరస్థాన్ లో కనీస వసతులు కల్పనకు తీసుకోవా ల్సిన చర్యలు తెల పాలని వారిని ఎమ్మె ల్యే కందికుంట కోరారు. ఈద్గా మైదానంలో నమాజ్ చదివే ప్రాంతంలో 200 అడు గుల మేర షెడ్డు ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంత మంతా మరింతగా సుందరీకరించాలని, కొన్నిచోట్ల సిసి రోడ్లు వేయాలని తెలియ జేశారు. అలాగే విద్యు త్ టవర్స్ ఏర్పాటు చేయాలన్నారు. కబ రస్థాన్లో ఉన్న రహదా రులన్నీ సిమెంట్ రోడ్లు వేయడం జరుగు తుందని వివరించారు. అలాగే వృద్ధులు కుర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు, కార్యాలయానికి ప్రత్యేకంగా గదిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రూ. 2.85 కోట్ల తో అభివృద్ధి పనులు ఖర్చు చేయడం జరుగుతుందని తెలి యజేశారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ మాట్లా డుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్నారని, మీ సమస్యలు, అభివృద్ధి పనులపై చర్యలు తీసుకోవాలని తమకు ఆదేశిస్తున్నారని, పట్టణ ముస్లింలు పర్వదిన వేడుకల్లో ప్రార్థనలు సౌకర్యవం తంగా చేసుకోవాలన్న ఉద్దేశంతోనే ఈద్గా మైదానం ను అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే చర్యలు చేపట్టినట్లు వివరించారు. కార్య క్రమంలో కమిటీ సభ్యులతో పాటు, మత పెద్దలు పాల్గొ న్నారు.

అలాగే మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ దిల్షాదున్నిసా అధ్యక్షతన మున్సిపల్ అభివృద్ధిపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధికారులు, కౌన్సిలర్లతో సమా వేశం నిర్వహించారు. కదిరి పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పలు సూచనలు ఇచ్చారు. కదిరి అభి వృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూ ర్చడం జరుగుతోందని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు సౌకర్యవం తమైన రహదారులు, తాగునీరు, మౌలిక వసతుల కల్పన, సిసి రోడ్లు, ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఒక్క రూ బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పై ఎమ్మెల్యే కందికుంట సైతం చర్చించి పలు సూచ నలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆలే కమిషనర్ శ్రీనివా స రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు కే ఎస్ బాహావుద్దీన్, బాబయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల టెండర్లపైన అవగాహన సదస్సు..




కదిరిటౌన్, మేజర్ న్యూస్ : కదిరి ఆర్టీసీ బస్టాండు నందు ఖాళీగా ఉన్న, వ్యాపారానికి అనువైన దుకాణ ములు కోసం క్యాంటిన్, మెన్స్ బ్యూటి పార్లర్, ఆఫీసు, మిల్ డైరీ, కూల్ డ్రింక్స్, బేకరి, టిఫిన్ సెంటర్స్ తదితర షాపులు 09 ఖాళీగా ఉన్నట్లు ఆర్టిసి డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు. వీటి టెండరు తేది 13 న బుధవారం జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం పుట్ట పర్తి నందు మధ్యా హ్నం 2.00 గంటల లోపు జరుగునని డి ఏం తెలియజేశారు. ఈ విషయాలపైన ఔత్సాహికులతో తేది 07న గురువారం ఉదయం: 11.30 గంటలకు డిపో మేనేజరు కార్యాల యంలో నిర్వహించే కదిరి డిపో నందు అవగాహన సదస్సులో ఆసక్తి గలవారు పాల్గొనాలన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కందికుంటకు వినతి




కదిరిటౌన్, మేజర్ న్యూస్ : కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో గత 20 సంవత్సరాల నుండి 28 మంది మహిళలు ఔట్సో ర్సింగ్ ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్నారు. కార్మికుల ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు సిఐటియు నాయ కులు ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మహిళలు వినతి పత్రం సమర్పిం చారు. వారు మాట్లా డుతూ ప్రతినెలా ఇవ్వాల్సిన వేతనం క్రమంగా ఇవ్వడం లేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు ఉద్దేశ పూర్వకంగా బయటి వాళ్లకు పని కల్పిస్తూ కార్మికుల మధ్య గొడవ లు పెట్టే ప్రయత్నం చేశారు. శాసనసభ్యు లు కందికుంట వెంకట ప్రసాద్ ను కోరారు. అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్ నరసింహులు నాయకులు రామ్మోహన్, బాబ్జాన్, జగన్, ఉదయ్ కార్మికులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని అం గన్ వాడి సెంటర్ల లో కలెక్టర్ ఆదే శాల మేరకు తల్లిపా లు వారోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగా దేవి, అంగన్ వాడి కార్యకర్తలు బాలిం తలు అంగనవాడి పిల్లలు ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్స వంపై ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఐకెపి ఎపిఎం భారతి మాట్లాడుతూ గర్భ వతులు బాలింతలు 3 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లల తల్లులు, తల్లి బిడ్డకు పాలను తాపడంపై కలిగి ప్రయోజనాలు, సురక్షితంగా జీవనం సాగిస్తారని, తల్లిపాలు బిడ్డకు పుట్టేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి రాజశేఖర్, అంగన్వాడి సూపర్వై జర్ గంగాదేవి, ఏపీఎం భారతి, హాస్పటల్ సిబ్బంది కార్తీక్, డాక్టర్ అపర్ణ పంచాయతి కార్యదర్శి మమత, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, అంగన్వాడి టీచర్, రమా దేవి సరస్వతి,కార్యకర్తలు గర్భవతులు, పిల్లలు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్: పట్టణ టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సల్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్ లను బుధవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆవిష్కరించారు. యాంటీ డ్రగ్స్ ను యువత ప్రతి ఒక్కరు పాటించాలని ఎమ్మె ల్యే సూచించారు. డ్రగ్స్ కు అల వాటు పడితే జీవితమే చిత్తవుతుందని ప్రతి ఒక్కరు విషయాన్ని గ్రహించాలన్నారు. అలాగే టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీ యమని, వీటిపై విస్తృత ప్రచారం చేసి అవ గాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, చైర్మన్ దిల్షాదున్నీసా, బహుద్దీన్, కొయ్య రాజేంద్ర, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, తదితర టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రమోహన్ మృతి పార్టీకి తీరని లోటు

### – రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మడకశిర చంద్రమోహన్ (55) గుండెపోటుతో ఉదయం హఠాన్మరణం చెందడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై వింగ్ కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైస్సార్సీపీ పార్టీ స్థాపన కాలం నుంచే నిస్వార్థంగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన చంద్రమోహన్, నిబద్ధతగల నాయకుడిగా గుర్తింపు పొందారని ఆయన పేర్కొన్నారు. వారి మృతి పార్టీకి, కుటుంబానికి తీరనిలోటని ఆయన అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చంద్రమోహన్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# రేపటి నుంచి పండమేరు పాత బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం

## - బ్రిడ్జ్ బేరింగులు దెబ్బ తినడం వల్ల 8 నెలలుగా ఆగిన రాకపోకలు
## - రూ.85 లక్షలతో మరమ్మతు పనులు -ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో 3నెలల్లో పనులు పూర్తి



రాప్తాడు మేజర్ న్యూస్: అనంతపురం నగరం టీవీ టవర్ సమీపంలో, ఆర్డిటి క్రికెట్ స్టేడియం దగ్గర ఉన్న పండమేరు పాత బ్రిడ్జిపై శుక్రవారం నుంచి రాకపోకలు పునః ప్రారంభం కానున్నాయి. గత ఏడాది అక్టోబర్ మాసంలో భారీ వర్షాలు కురవడం వల్ల.. వంకలో భారీగా నీరు ప్రవహించింది. బ్రిడ్జిని తాకుతూ నీరు రావడంతో బేరింగులు దెబ్బతిన్నాయి. అప్పట్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ బ్రిడ్జిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జ్ బేరింగ్ లు దెబ్బ తినడం వల్ల రాకపోకలు కొనసాగించడం ప్రమాదకరమని హెచ్చరించారు. దీంతో పక్కనే ఉన్న కొత్త బ్రిడ్జిపై వన్ వే లో రాకపోకులకు అంతరాయం లేకుండా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. పాత వంతెన మరమ్మతుల కోసం కోటి రూపాయలు అంచనాతో ప్రతిపాదనలను కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖ వారికి అధికారులు పంపారు. కేంద్ర ప్రభుత్వంతో ఎమ్మెల్యే సునీత మాట్లాడి ఈ ఏడాది మార్చి 27న ఆమోదించేలా చేశారు. టెండర్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఏప్రిల్ 29న ముంబైకి చెందిన టెక్ ఫాస్ట్ రీబిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి పనులు అప్పజెప్పారు. 85 లక్షల వ్యయంతో ఆరు నెలల కాలపరిమితిలోగా పాత వంతెన పనులను పునరుద్ధరించాలన్నారు. ఎన్.హెచ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో కేవలం మూడు నెలల కాల పరిమితిలోనే పూర్తి చేసేలా ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యవేక్షించారు. స్వయంగా బ్రిడ్జిని సందర్శించి అధికారులపై ఒత్తిడి చేశారు. దాదాపు 8 నెలలుగా వన్ వే మార్గంలో బ్రిడ్జి మీద రాకపోకలు సాగుతున్నాయి. దీనివల్ల పలుసార్లు ట్రాఫిక్ సమస్య కూడా ఏర్పడింది. ఎమ్మెల్యే పరిటాల సునీత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇటీవల ఇదే మార్గంలో పైప్ లైన్ మరమ్మతులు కారణంగా రెండు రోజులు వాహనాల రాకపోకలు ఆగాయి. ఆ సమయంలో కూడా అధికారులతో మాట్లాడి బ్రిడ్జిని మరోసారి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి రాకపోకలు ప్రారంభించే విధంగా చూడాలన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నుంచి పాత బ్రిడ్జిపై రాకపోకలు పునః ప్రారంభం కానున్నాయి. ఇన్ని రోజులు ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బంది కలిగిందని.. అయితే బ్రిడ్జి భద్రత దృష్ట్యానే రాకపోకలు ఆపినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇక నుంచి యధావిధిగా రాకపోకలు కొనసాగుతాయని ఆమె ప్రజలకు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు,
ఓ.డి.చెరువు

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రేడియో థెరపీ ఆరంభం

## - ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం
## - త్వరలోనే రేడియో థెరపీ ద్వారా చికిత్సలు ప్రారంభిస్తాం - రేడియో థెరపీకి పూర్తిస్థాయిలో అనుమతులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రేడియో థెరపీ ద్వారా క్యాన్సర్ రోగులకు శస్త్ర చికిత్సలను అందించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ప్రత్యేకంగా మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు. ముంబై కి చెందిన ప్రముఖ సంస్థ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రేడియో థెరపీకి సంబంధించి క్యాన్సర్ రోగులకు చికిత్సలు అందించేందుకు ధృవీకరణ అందజేయడం జరిగిందని తెలిపారు. వారి నివేదికల ఆధారంగా ఇటీవల నూతనంగా ప్రారంభించిన అడ్వాన్స్ టెక్నాలజీ పరికరాల అందుబాటులో ఉండడంతో వాటి పనితీరుపై సంబంధిత ముంబైకి చెందిన సంస్థ అన్ని అర్హతలతో పూర్తి స్థాయిలో చికిత్సలు అందించేం దుకు అవకాశం ఉందని ధ్రువీకరించడం జరిగింద న్నారు. వారి ఆదేశాలతో తాము పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అనుబంధంగా కొనసాగుతున్న క్యాన్సర్ యూనిట్ లో ప్రత్యేకంగా చికిత్సలు అందించేందుకు పెద్ద ఎత్తున చొరవ చూపుతున్నామని ఆ యన తెలిపారు. ఇందులో భాగంగా గతంలో తమకు కీమోథెరపీకి మాత్రమే అవకాశం ఉందని నేడు ధ్రువీకరణ రావడంతో రేడియో థెరపీకి కూడా అవకాశం దక్కిందన్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న రోగులను గుర్తించామని వారికి సమాచారాన్ని అందించి మరో రెండు మూడు రోజులలో చికిత్సలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీని ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో క్యాన్సర్ రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుం దని ఆయన స్పష్టం చేశారు. రేడియో థెరపీ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నామని ఆయన తెలియజేశారు. వైద్యుల సహకారంతో దీనిని విజయవంతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

# ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి...
## డిఆర్ఓ మలోలా

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : పంచాయితీ మరియు మునిసిపాలిటీ పరిధిలో ఉన్న నీటి వనరుల ఆక్రమణలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల మేరకు అట్టివారిపై నోటీసులు జారీ చేసి తొలగించే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ మలోలా సంబంధిత శాఖఅధికారులనుఆదేశించారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని డిఆర్ఓ నిర్వహించిపలుఆదేశాలుసూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు మరియు ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వయంతో ఒక బృందంగా క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ ఉన్న వాస్తవ స్థితిగతులను పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగావెళ్లేందుకుఅవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు. వచ్చే సమావేశంలో ఈ అంశాలలో పురోగతిని సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారితెలిపారు.ఆక్రమణలను గుర్తించి వాటిని వారం లోగా తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.



# సింగల్ విండో అధ్యక్షుడిగా కేశన్న ఎంపిక

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :స్థానిక సింగిల్ విండో అధ్యక్షుడిగా సి కేశన్న ఎంపిక చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కేశన్న మాట్లాడుతూ నా ఎంపికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ మొంటిమడుగు కేశవరెడ్డి, డిసభ కమిటీ సభ్యుడు ఆలం నరసా నాయుడు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి, జిల్లా నాయకులు శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డికి సాలవాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్, సర్పంచులు ఎస్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# కీర్తన గోల్డ్‌లోన్ బ్రాంచ్ ప్రారంభం




నల్లమాడ, మేజర్ న్యూస్ :నల్లమాడలో కొత్త బాలాజీ పాఠశాల ఎదురుగా కీర్తన గోల్డ్ లోన్ బ్రాంచ్ ను సంస్థ ఉపాధ్యక్షులువైస్ నరేష్ నాయుడు బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నల్లమాడ మండల ప్రజల సౌక ర్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నల్లమాడలో కీర్తన గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభించడం అందరికీ ఎంతో సంతోషకరమని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగ భూషణ నాయుడు, సుధాకర్ రెడ్డి, నాగభూషణం రెడ్డి, శ్రీరాములు, లోకేష్ రెడ్డి, రమణ , కేశవరెడ్డి సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి 40కుటుంబాలు చేరిక

**సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీలో చేరామన్న నాయకులు**
**పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో పని చేస్తామన్ననాయకులు నాయకులు**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్** ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రిలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీలో కీలకంగా ఉన్న పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తాడిమర్రికి చెందిన టీడీపీ నాయకులు హర్ష, గణేష్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సమక్షంలో పార్టీలోకి వచ్చారు. తాడిమర్రికి చెందిన బండారు నరేంద్ర, పన్నూరు నాగభూషణ, హరిజన నరసింహుడు, తలారి నారాయణస్వామితో పాటు మొత్తం 40కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో శ్రీరామ్ వీరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తున్న తీరు చూసి.. ఆయనతోనే మా ప్రాంతానికి మంచి జరుగుతున్న నమ్మకంతో పార్టీలోకి వచ్చినట్టు నాయకులు తెలిపారు. వైసీపీలో గత కొన్నేళ్లుగా పని చేస్తున్నా.. ఎలాంటి గుర్తింపు లేకపోగా.. మా ప్రాంతానికి ఎలాంటి మంచి జరగలేదన్నారు. పరిటాల శ్రీరామ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. ఇప్పుడు అధికారంలో ఉన్నా.. ప్రజల కోసమే పని చేస్తున్నారన్నారు. తాడిమర్రి ప్రాంతంలో ప్రజలకు ఏ సమస్య ఉన్నా.. శ్రీరామ్ వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఇటీవల ఆయన మీ సమస్య-మా బాధ్యత పేరుతో చేపట్టిన కార్యక్రమాలు కూడా మమ్మల్ని మరింత ఆకర్షించాయన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలో చేరామని.. ఇక నుంచి శ్రీరామ్ నాయకత్వంలో పని చేస్తామని తెలిపారు. మరోవైపు శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీలో చాలా మంది నాయకులు ఇబ్బందులు పడ్డారని.. గతంలో పార్టీ అధికారంలో ఉన్నా కూడా వారు బాధితులుగానే మారారన్నారు. ఆ పార్టీలో ఇబ్బంది పడ్డ ఎవరికైనా సరే తాము అండగా ఉంటామని శ్రీరామ్ తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లే పక్కిర రెడ్డి దాసరి నాగేంద్ర , వై భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు ఆట వస్తువులు, బట్టలు పంపిణీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో కొత్తకోట మస్తాన్ పేట్ వన్ అండ్ టు బెంచ్ కొట్టాల టు అంగన్వాడి కేంద్రాలకు బుధవారం ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో ఆట వస్తువులు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఒకటవ పట్టణ సీఐ బి మనోహర్, ఆ నలుగురు సేవా సమితి అధ్యక్షుడు మంజుల వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ మనోహర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రంగా లేని కారణంగా అనారోగ్యంతో ఉంటారని తెలిపారు పిల్లలకు మంచి విద్యను ఆహారము ఆటలు అందించే దానికి అన్ని విధాలుగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. దాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకి పిల్లలను మంచి ప్రయోజకులుగా చేయడానికి ఎటువంటి నేర ప్రవృత్తి గాని అసాంఘిక కార్యకలాపాలు కానీ పాల్పడకుండా పిల్లలని మంచి మార్గం వైపు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంచి మార్గం వైపు నడిచేటువంటి విద్యార్థులకు వారి కుటుంబాలకు ఆ నలుగురు సేవా సమితి అండగా ఉండి వారి యొక్క బాగోగులు విషయంలో మరింత మంది స్వచ్ఛంద సంస్థల ద్వారా మీకు సహకరించడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, సువాసిని, శ్రీదేవి నాగమణి, జూల్యా కుమారి ఏపీ చక్రపాణి, పురుషోత్తం, అశోక్, రవితేజ, పాల్గొనడం జరిగినది.

# సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ శివన్న మృతి

**శివన్న మృతి పార్టీకి తీరని లోటు- జిల్లా కార్యదర్శి జాఫర్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ హొతూర్ శివన్న (73) బుధవారం అనారోగ్యంతో ఉరవకొండలో మృతి చెందారు. శివన్న వజ్రకరూరు మండలం చిన్న హొతూరు గ్రామంలో జన్మించారు ఆయన పేదల పక్షపాతిగా కమ్యూనిస్టు పార్టీలో చురుకైన నాయకునిగా పనిచేశారు. గతంలో ఏఐవైఎఫ్ నాయకులుగా, అలాగే ఉరవకొండ నియోజకవర్గ సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మరియు సిపిఐ పార్టీ అనుబంధ రైతు సంఘం రాష్ట్ర నాయకులుగా కూడా అనేక సంవత్సరాలు పనిచేశారు. ఉరవకొండ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలలో శివన్న చురుగ్గా పాల్గొన్నారు. నియోజకవర్గంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి, చాయాపురం రంగన్న, కోటిరెడ్డి నాయకత్వంలో జరిగిన అనేక పోరాటాలలో ఆయన కలిసి పనిచేశారు. నిత్యం రైతు, కార్మిక సమస్యలపై ఆయన తన గలాన్ని వినిపిస్తూ వచ్చారు. సమ, సమాజ స్థాపన కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన కామ్రేడ్ శివన్న మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సి. జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, కేశవరెడ్డి తదితర నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండలో అనారోగ్యంతో మృతి చెందిన కామ్రేడ్ శివన్న భౌతిక గాయాన్ని నాయకులు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉరవకొండ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం మరియు రైతాంగ సమస్యలపై అలుపెరుగని ఎన్నో పోరాటాలు కామ్రేడ్ శివన్న నిర్వహించారని వారు తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం కార్యదర్శి మల్లికార్జున, పార్టీ సీనియర్ నాయకులు చెన్నారాయుడు, శ్రీధర్, గన్నే మల్లేష్, పురిడి తిప్పయ్య, వన్నూరమ్మ, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు. అలాగే సిపిఐ, సిపిఎం వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు కూడా శివన్న మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

# తల్లిపాలే చంటి బిడ్డకు అమృతం

కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని ఒకటి మరియు రెండవ అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఈశ్వరమ్మ, మహిళా పోలీస్ వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన శిశువుకు తల్లిపాలే అమృతం అని, తల్లి ముర్రుపాలు బిడ్డకు టీకా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు శాంతమ్మ, హసీనా, రాధా, ప్రవల్లిక ఆ అంగన్వాడీల పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన మాజీ సింగల్ విండో డైరెక్టర్



**కూడేరు మేజర్ న్యూస్:-** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్టర్ హనుమంత్ రెడ్డి బుధవారం భారతీయ జనతా పార్టీలోకి అనంతపురంజిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డిని బిజెపిలోకి స్వాగతం పలుకుతూ పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ రాజేష్ మాట్లాడుతూ. బిజెపి పార్టీలోకి. వలసల సంఖ్యలు భారీగా పెరుగుతున్నాయని బిజెపి పార్టీపై అభిమానం ఉన్నవారు భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎస్ మాధవ్ న్యాయకత్వంలో బిజెపి పార్టీ గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీలోకి చేరిన హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడు బీసీ వర్గానికి చెందిన ఆయన రాజకీయంగా అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్నాడని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందున వారు చేస్తున్నటువంటి దేశం కోసం ప్రజల క్షేమం కోసం ఆకర్షితునై బిజెపిలో చేరడం జరిగిందని ఆయన విలేకరులకు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం అనునిత్యం పాటుపడతానని అన్నారు.

## సోలార్, పరిశ్రమల అభివృద్ధి పేరిట

# పేదల భూములు కొల్లగొడుతున్నారు

**ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం. మల్లికార్జున**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలో పేదలు సాగు చేసుకునే వ్యవసాయ భూములను పరిశ్రమల అభివృద్ధి సోలార్ ప్రాజెక్టుల పేరుతో ఆదాని అంబానీ కంపెనీలకు కట్టబెట్ట రాదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున బుధవారం డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్రభుత్వం భూ సేకరణ చేపట్టాలన్నారు వ్యవసాయం మీద ఆధారపడిన వ్యవసాయ కార్మిక కుటుంబాలకు తగు నష్టపరిహారం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వేలాది ఎకరాల వ్యవసాయ భూములను కంపినీలకు అప్పగించి రైతులను బికారులుగా మారుస్తున్నారనీ వారు విమర్శించారు రైతుల నుండి భూమి సేకరించిన గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు 30 సంవత్సరాలపాటు నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు మార్కెట్ విలువకు నాలుగు రెట్లు విలువను భూములకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు గడువుతీరిన తర్వాత రైతులకు భూములు అప్పగించే విధంగా గ్యారెంటీగా హక్కుపత్రం ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేసారు..

## అన్న కుటుంబమని చూడకుండా అంతమొందించాలని చూస్తున్నారు.

**మీడియాతో సమావేశంలో వాపోయిన బాధితురాలు.**



**అనంతపురం, మేజర్ న్యూస్** కుటుంబ ఆస్తి హక్కులో భాగంగా ఇవ్వాల్సి వస్తుందని అన్న కుటుంబం పై హత్యాయత్నానికి పాల్పడుతున్నారని గుత్తికి ఆర్ఎస్ రోడ్డు కు చెందిన మహిళ బుధవారం మీడియాతో ఆరోపించింది. ఈ సందర్భంగా బాధితురాలు సరస్వతి మాట్లాడుతూ.. తన భర్త అనారోగ్యంతో మంచం పడగా, అన్న అనారోగ్యంపై కనీసం సానుభూతి చూపకపోగా, అన్న భార్య కుటుంబాన్ని అంతమొందిస్తే వారి భాగానికి వచ్చే ఆస్తి కూడా మాకే అధికంగా కలిసొస్తుంది అని, మా అన్న కుటుంబానికి దిక్కు ఎవరూ లేరని మాపై కుట్రపల్లి వేట కొడవళ్లతో హత్యాయత్నానికి పాల్పడుతున్నారని బాధితురాలు మీడియాతో గగ్గోలు పెట్టారు. ప్రజాస్వామ్యంలో యదేచ్చగా దాడులు దౌర్జన్యాలు చేస్తూ హక్కులను కాలరాస్తున్నారు అని, అటువంటి వారిపైన, మాపై దాడికి పాల్పడుతున్న మా భర్త సోదరుల పై క్రిమినల్ చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు.

## హంపాపురం, గొల్లపల్లిలో మీ సమస్య - మా బాధ్యత కార్యక్రమం



**రాప్తాడు మేజర్ న్యూస్** :మండల పరిధిలోని హంపాపురం, గొల్లపల్లి గ్రామాల్లో తెదేపా నాయకులు అధికారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు సమస్యలపై వినతులు అందించారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ ప్రధానంగా రైతులు రీ సర్వే జరిగిన ప్రాం తాల్లో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని రెవెన్యూ అధికారులు రైతుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు . అదేవిధంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ విద్యుత్ సమస్యలపై అధికంగ వినతులు వచ్చాయని వాటన్నింటిపై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



## విద్యార్థుల పాలిట శాపంగా మారిన జిఓను రద్దు చేయాలి

### - అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకుల వినూత్న నిరసన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలోకి రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు వెళ్లకూడదని ... కూటమి ప్రభుత్వ విడుదల చేసిన జీవో నెం. 30 విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఆదివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లేదని రెడ్బుక్ పాలన, ఎల్లో బుక్ ఎడ్యుకేషన్ పాలసీ నడుస్తుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు బయటకి వస్తాయన్న భయంతోనే ప్రభుత్వ పాఠశాల్లోకి ఎవ్వరూ వెళ్ళకూడదనే జీవోని రిలీజ్ చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అద్భుతంగా పరిపాలిస్తే విద్యార్థులని విద్యార్థి నాయకులు గానీ, ప్రజా సంఘాల నాయకులు గాని కలవకూడదన్న జీవోని ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను నీరుగార్చడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని దుయ్యబట్టారు. రాష్ట్రములో జైలులో ఉన్న ఖైదీలను కలవడానికి వెసులుబాటు ఉన్నది గానీ చదువుకునే విద్యార్థులు కలవడానికి అవకాశం లేకుండా చేసిన ఘనత దేశ వ్యాప్తంగా ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని మండిపడ్డారు. ఎల్లో బుక్ రూల్స్ తో విద్యా వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందన్నారు. తక్షణమే జీవో ని రద్దు చేయాలని గతంలో జనసేన అధినేతగా పవన్ కళ్యాణ్ స్కూల్ కి వెళ్ళిన సందర్భాన్ని మరిచిపోయారని తెలిపారు. ప్రస్తుతం జీవో మీద మాట్లాడకుండా మౌన దీక్ష ఎందుకు చేస్తున్నారని విద్యార్థుల పక్షపాతిగా పవన్ కళ్యాణ్ ప్రశ్నించాలని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. నగర అధ్యక్షులు కైలాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంత్ రెడ్డి, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గంగ శివుడు యాదవ్, నగర కార్యదర్శులు ఫయాజ్,పులి కార్తికేయ,రోహిత్,ఆదిల్, జిలాన్, నరేందర్ రెడ్డి,సతీష్, నాగేంద్ర నాయకులు షెక్ష,దాదు,వంశీ నాయుడు,సుభహన్,ఆఫ్రిద్, ఇమ్రాన్,షాహిద్,శివ, సాయి,రవి,పూజ విగ్నేష్, సురేంద్ర, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుల భర్తీని పారదర్శకంగా చేపట్టాలి



నల్లమాడ, మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా లో సమగ్ర శిక్షలో కార్యా లయంలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ నియా మకాల సంబం ధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని వాటికి సంబందించిన అర్హతలు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేసి తీసుకో వాలని ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండామెరిట్ ప్రాతి పదికన నియామకాలు చేపట్టాలని సత్య సాయి జిల్లా ఏపీ టీఎఫ్ 1938 ఉపా ధ్యాయ సంఘం నాయ కులు బడా హరి ప్రసాద్ రెడ్డి, వెంకటేష్ బాబు, విశ్వనాథరెడ్డిలు, జిల్లా విద్యాశాఖ అధికారులను సమగ్ర శిక్ష ఏపీ సీని డిమాండ్ చేసినట్లు తెలిపారు . దీనివలన ఎటువంటి రాజకీయ నాయకులు సిఫార్సులు తీసుకో కుండా ఈ నియామకాలను చేపట్టినట్లయితే న్యాయం చేసినట్లు అవుతుందని నిబద్దతతో ఎంపి కైన వారు పనిచేయ డానికి అవకాశం ఉంటుందని అందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు.

## మహిళకు మత్తుమందు ఇచ్చి బంగారు గొలుసు తీసుకెళ్లిన దుండగులు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఓ దుకాణంలో మహిళకు మత్తుమందు ఇచ్చి దుండగులు బంగారు గొలుసు ఎత్తుకెళ్లారు. బాధితురాలు కుసుమాంబ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం పుట్టపర్తి పట్టణంలోని స్టేట్ బ్యాంకు వీధిలోగల మంజునాథ ఫ్యాన్సీ స్టోర్ నందు కుసుమాంబ అనే మహిళతో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వ్యాపారం చేస్తూ ఆ మహిళకు మత్తు వచ్చే విధంగా పౌడర్ లాంటి పదార్థాన్ని వెదజల్లారు. ఫ్యాన్సీ దుకాణంలో వస్తువులను కొనుగోలు చేస్తున్నట్టు నటించి ఆ మహిళకు మత్తు వచ్చే విధంగా ఓ పదార్థాన్ని వెదజల్లి మాటలలోకి దింపి ఆ మహిళ ద్వారానే మెడలో కల బంగారు గొలుసును బయటకు తీయించారు. నిమిషాల వ్యవధిలో దుండగులు బంగారు గొలుసును తీసుకుని వెళ్లిపోయారని బాధితురాలు కుసుమాంబ వాపోయారు. నాలుగు తులాల బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారంటూ గగ్గోలు పెట్టింది. ఈ విషయంపై కుసుమాంబ పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన అర్బన్ ఇన్చార్జి సీఐ మారుతి శంకర్ వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితురాలితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎస్పి విజయ్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆ ప్రాంతంలో కల సీసీ కెమెరాలు ద్వారా దుండగుల రాకపోకలను గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ సత్యసాయి నీటి పథకం కార్మికుల సమ్మెబాట



కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి నీటి పథకం పంపు హౌస్ వద్ద బుధవారం కార్మికులు సమ్మెబా ట ప్రకటిం చారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడు తూ గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, అధి కారులకు, మంత్రులు కలిసి పలుమార్లు విన్నవించిన ఫలితం లేదన్నారు. శ్రీ సత్య సాయి నీటి సరఫరా పథకం ద్వారా సుమా రు 1000 గ్రామాలకు 10 లక్షల మంది ప్రజలకు, 540 మంది కార్మికులు రాత్రింబ వళ్లు కష్టపడి తాగు నీటి అందిస్తున్నామని కుటుంబ పోషణ పిల్లల చదువుల ఖర్చులతో పాటు, ప్రతి రోజూ ప్రజలకు నీరు ఇవ్వాలంటే కూడా కార్మికుల వేతన కూలి డబ్బు నుండే ఖర్చు పెట్టుకుని పైప్ లైన్ వెంబడి గ్రామ గ్రామానికి వెళ్లాల్సి ఉంటుందని అద నంగా దారి ఖర్చులు ఇవ్వరన్నారు. నాలుగు నెలలుగా వేతనాలు లేకపోతే కుటుంబంలో పోషణ దేవుడెరుగు పైప్ లైన్ వెంబడి తిరిగే ఖర్చు లు కూడా లేకుండా డ్యూటీలు కూడా చేయలేకున్నామని వాపోయారు. విధి లేని పరిస్థితుల్లో 2025 ఆగస్టు 11 నుండి సమ్మెకు వెళ్తు న్నాము. సమ్మె చేసే వరకు అధికారులకు కానీ, ప్రభుత్వ పెద్దలకు కానీ నీటి పథకం గురించి పట్టదు. 14 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చిన అధికారులు మాట్లాడిన పరిస్థితి కూడా లేదు. సత్య సాయి బాబా 100వ జన్మదినం ప్రతిష్ట, ప్రజల నీటీ అవసరం గుర్తించమని కార్మికు లకు మాత్రమే చెబు తున్నారు. అధికారు లు కూడా గుర్తించి నిధులు కేటాయించి వేతనాలు మంజూరు చేస్తే మేము కూడా మరింతగా విది నిర్వహణలో ఉంటామని తెలిపారు. ప్రభుత్వం గత సంవ త్సరం 33 కోట్ల రూపా యలు కేటాయిస్తే, 2025 ఫిబ్రవరి నాటికే సరిపోయింది. ఈ సంవత్సరము కేవలం 13.7 కోట్ల రూపా యలు మాత్రమే కేటా యించారు. అది కూడా త్రైమాసిక మునకు మూడు కోట్లు ప్రకారము విడుదల చేసేటట్లు చేశారన్నారు. అందుకే తాము సమాచారము ప్రభుత్వ అధికా రులకు, మండల తహసిల్దార్ కు సమ్మె సమాచారం తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమకు నాలుగు నెలల నాలుగు వెంటనే ఇవ్వాలని, పథకము సక్రమ నిర్వహణకు అవసరమయ్యే పూర్తి బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిం చాలని కార్మికులు డిమాండ్ చేశారు.

## జీతాలు చెల్లించాలని కార్మికులు వేడుకోలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : సత్యసాయి తాగు నీటి పథకంలో పని చేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలు గా జీతాలు చెల్లిం చడం లేదని జిల్లా కలెక్టర్ ఎస్ ఈ.బోర్డు సభ్యులకు వినతి పత్రం అందజేసిన పట్టించుకోకపోవడం చేత విధి లేని పరిస్థితుల్లో సమ్మెకు ఈనెల 11వ తేదీ నుంచివెళ్లడానికి అందరి అధికారులకు తెలియ జేయడం జరుగుతుందని తెలిపారు. జీతాలు చెల్లించాలని 14 రోజులు గడిచిన స్పందించకపోవడం చేత కార్మికులుగా మేము ఏమి తిని బ్రతకాలని.. జీతాలు చెల్లించి ఆదుకోవాలని బుధవారం నల్లమాడ మండలం లో పనిచేసే సత్య సాయి తాగు నీటి కార్మికులు. తహ సీల్దార్ రంగనాయ కులకు, నల్లమాడ పంచాయతీ సర్పంచ్ భారతి, కార్యదర్శి త్రివేణి లకువినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రతి ఒక్కరికి అవసరమైన తాగు నీటిని నీటిని చేసి అందరికీ అందు బాటులో ఉండి పని చేసే సత్యసాయి తాగునీటి కార్మికులకు జీతాలు చెల్లించక పోవడం అధికారుల బాధ్యత రహితంగా ఉందని తెలిపారు అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, అధి కారులు, తమ సమ స్యల పట్ల ఉదాసీనతంగా వ్యవహ రించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తే తప్ప జీతాలు ఇవ్వరా అంటూ ఆవే దన వ్యక్తం చేశారు. తాము ప్రతిరోజు ఉపాధి పనికి వెళ్లిన తమ కుటుంబాలు గడిచేవని అలా కాకుండా ప్రజల కోసం నిత్యం పరితపించే మాకే ఇలా అన్యా యం చేయడం భావ్యం కాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి తమకు రావలసిన జీతాలను వెంటనే ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎన్. వెంకటేష్, శంకర, శ్రీనివాసులు, కేశవ శామీర్, ఓబిరెడ్డి , సుధాకర ఉన్నారు.

## నేత్రపర్వంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం



అనంతపురం, మేజర్ న్యూస్ : పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసంలోని 8 ద్వాదశిలలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు. అందులో భాగంగా శ్రావణ మా సం శుక్ల పక్షంద్వాదశి నాడు ఈ దినం లక్ష్మీ అమ్మవారికి ప్రీతికరంగా లక్ష్మీనారాయణ స్వామివారి కళ్యాణాన్ని తోపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం శ్రీలక్ష్మీ నారాయణ స్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్షేన ఆరాధన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘువేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా

## ఆర్ట్స్ కళాశాలలో బ్రెస్ట్ ఫీడింగ్‌పై అవగాహన




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కార్యక్రమం యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ అయిన భాస్కర్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల తల్లికి, పిల్లకు మధ్య సంబంధం ఏర్పడుతుందని, పిల్లల అవసరాలకు తగ్గట్టుగా తల్లి పాలు ఇవ్వడం చేస్తుందని, తల్లిపాలు ఎప్పుడైనా ఎక్కడైనా ఏ ప్రదేశంలో అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పిల్లలకు ఇవ్వవచ్చు. తల్లిపాలు తాగినటువంటి పిల్లలలో ఆరోగ్యంగా ఉంటూ తమ జీవిత ప్రయాణాన్ని సాగిస్తారని చెప్పారు, పిల్లలు తల్లి పాలు తాగినటువంటి పిల్లలు జీవితాంతం ఎలాంటి రోగాలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని, వ్యాక్సిన్లు వేసుకున్నప్పుడు కూడా అవి చక్కగా పనిచేస్తాయని చెప్పారు. తల్లి పాలను బిడ్డ పుట్టినప్పటినుంచి ఇవ్వాలని అలా ఇస్తేనే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. దీనినే గోల్డెన్ హవర్ అని అన్నారు. బిడ్డ పుట్టినప్పటినుంచి తల్లికి ముర్రిపాలు వస్తాయని ఇవి వారం రోజులు పాటు వస్తాయని వాటిని కూడా పిల్లలకి తప్పకుండా తాపించాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల ఎలాంటి పర్యావరణ కాలుష్యం కాదని అలాగే అలాగే ఎప్పుడైనా ఎక్కడైనా ఇవ్వవచ్చని దీనికి డబ్బులు కూడా ఖర్చు కావని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహన కార్యక్రమం ఆడపిల్లలకి తప్పనిసరి అని అన్నారు. యూత్ రెడ్ క్రాస్, కాలేజీ కో ఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఉపయోగ ఉంటుందని, పాల ఉత్పత్తికి పోలాటిన్ అనే హార్మోను ఉపయోగపడుతుందని అలాగే పాలు స్థనంలో నుంచి స్రవించడానికి ఆక్సిటోసిన్ హార్మోను ఉపయోగపడుతుందని ఇది తల్లి బిడ్డకు కూడా మంచి బంధాన్ని ఏర్పరుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కామర్స్ హెచ్ ఓ డి శ్రీరాములు, ఇతర అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కళ్ళుమరిలో ప్రపంచ తల్లి పాలవారోత్సవాలు

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని కళ్ళుమరి గ్రామంలో ఒకటవ, రెండవ అంగన్వాడి కేంద్రాల వద్ద బుధవారం ప్రపంచ తల్లిపాల వా రోత్సవాలలో భాగంగా ఏఎన్ఎం శ్రీవాణి ఆధ్వర్యంలో తల్లిపాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం శ్రీవాణి మాట్లాడుతూ, తల్లిపాల వారోత్సవాలను వారం రోజులు పాటు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు వరకు కేవలం తల్లి పాలను మాత్రమే ఇవ్వాలన్నారు. ఇతర ద్రవపదార్థాలను శిశువుకు తాగించరాదని తల్లులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీవాణి, ఆశ వర్కర్లు శాంతమ్మ, కవిత, అంగన్వాడి కార్యకర్తలు సిద్ద గంగమ్మ, నాగమణి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నవోదయకు దరఖాస్తు చేసుకోండి

లేపాక్షి, మేజర్ న్యూస్ : జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2026 -27 సంవత్సరానికి 9 తరగతి, ఇంటర్ ప్రవేశానికి సంబంధించి జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. ఇందుకోసం దరఖాస్తు చివరి తేదీ సెప్టెంబర్ 23 అని, 2026 ఫిబ్రవరి 7న పరీక్ష ఉంటుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో గుర్తింపు పొందిన పాఠశాలలో 8వ తరగతి, పదవ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు దరఖాస్తు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరవ తరగతి నవోదయ ప్రవేశం కోసం పరీక్షకు ఆన్లైన్లో ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్‌పై దాడి హేయమైన చర్య

### -వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు రమేష్ యాదవ్‌పై టీడీపీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దాడి రమేష్ యాదవ్ మీద జరిగిన దాడి మాత్రమే కాదని, రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల మీద జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. రాష్టంలో ప్రజాస్వామ్యం లేదన్నారు. నారా వారి రెడ్‌బుక్ రాజ్యం నడుస్తోందన్నారు. వైసీపీ బీసీలకు పెద్దపీట వేస్తూ.. బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి రమేష్ యాదవ్‌ను గుర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తిపై దాడిని రాష్ట్రంలోని అన్ని వర్గాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. పులువెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రజాస్వామ్య పద్దతిలో కాకుండా, ఆరాచక పద్ధతిలో గెలుపొందాలని చూస్తున్నారన్నారు. డబ్బు, మద్యం, విచ్చలవిడిగా పంపిణీ చేస్తున్నారన్నారు. టీడీపీ గుండాలు ఎన్ని కుట్రలు చేసినా.. అంతిమంగా పులివెందుల జెడ్పీటీసీ వైసీపీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రమేష్ యాదవ్‌పై జరిగిన ఘటనకు ఈసీ వెంటనే స్పందించి.. దాడి చేసిన టీడీపీ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు జరుగుతున్నాయి...

### మీ వద్ద ఉన్న బంగారాన్ని కాగితంలో పెట్టుకోండి చెప్పి మోసం చేసిన అపరిచిత దుండగులు

### మూడు తులాల బంగారం నష్టపోయినట్లు బాధితుడు లబోదిబో



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : కర్ణాటక ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంలో రాయదుర్గానికి వెళ్తు మార్గమధ్యలో 3 తులాల బంగారం అపరిచిత దుండగుల నుంచి మోసపోయిన ఘటన హీరేహాళ్ మండల పరిధిలో బుధవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల మేరకు కర్ణాటకలోనే రాంపురం పట్టణానికి చెందిన ఆంజనేయులు (56) ఎల్ఐసి ఏజెంట్గా పనిచేస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఉదయం రాంపురం నుండి ద్విచక్ర వాహనంలో బయలుదేరి మార్గమధ్యంలోనే పాత హడగాలి వద్ద ఎదురు వస్తున్న ముగ్గురు ద్విచక్ర వాహనదారులు ఆంజనేయులు ను చూసి ... ఇదిగో ఇలా అన్నారు... దొంగతనాలు జరుగుతున్నాయి.. మీ వద్ద ఉన్న బంగారాన్ని కాగితంలో పెట్టుకోవాలని ఆంజనేయులకు సూచించారు... ఈ క్రమంలోనే ఆంజనేయులు అపరిచిత దుండగులు చెప్పిన మాటకు విని తనతో ఉన్న మూడు తులాల బంగారాన్ని కాగితంలో ద్విచక్ర వాహనంలో ముందు పెట్టుకున్నాడు.. ఈ సందర్భంలోనే ఆంజనేయులు ముందుకు వెళ్లి చూడగా అందులో కాగితంలో రాళ్లు మాత్రమే ఉన్నాయని గమనించి ఘరానాంగా మోసపోయినట్లు బాధితుడు ఆంజనేయులు లబో దిబో అనుకున్నారు.. . ఘటన స్థలాన్ని రాయదుర్గం గ్రామీణ సీఐ వెంకటరమణ వెళ్లి బాధితులతో విచారించారు.. బాధితుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు..

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన తప్పనిసరి

### - మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా



అనంతపురం, మేజర్ న్యూస్ : తల్లిపాల వారోత్సవాల లో భాగంగా మెడికల్ కళాశాల సామాజిక వైద్యశాస్త్ర విభాగం మరియు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో ముందుగా మెడికల్ విద్యార్థులకు నర్సింగ్ విద్యార్థినిలకు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, పీడియాట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్, కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విజయేశ్వరి తిలకించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రశంస పత్రాలు అందించారు. పీడియాట్రిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింపోజిఎమ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను సమాజంలోని తల్లులందరికీ, మహిళలందరికీ, ముఖ్యంగా చదువుకుంటున్న విద్యార్థులకు తెలియజేసినట్లయితే తల్లిపాలతో మంచి వ్యాధి నిరోధక శక్తి సామర్థ్యాన్ని పుట్టిన పిల్లలు తెచ్చుకొని వ్యాధుల సంక్రమణకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాల వలన వచ్చే వ్యాధి నిరోధక శక్తి సామర్థ్యం జీవితమంతా వ్యాధులు నియంత్రణలో ప్రముఖ పాత్ర వహిస్తుందని, అందుకే ప్రతి తల్లి కనీసం రెండు సంవత్సరాల పాటు తమ పిల్లలకు పాలను ఇవ్వాలని, డబ్బా పాలు కంటే తల్లిపాలే శ్రేయస్కరం అన్న విషయాన్ని సమాజంలోని మహిళలందరికీ తెలియజేయాలని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్ మాట్లాడుతూ మన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తల్లిపాల బ్యాంకు ఉందని, అక్కడ పాలతో తల్లిపాలు అవసరమయ్యేవారు తీసుకోవచ్చని తెలిపారు. సామాజిక వైద్యశాస్త్ర విభాగం సామాజిక బాధ్యతలో భాగంగా ఆరోగ్య అవగాహన శిబిరాలను ప్రిన్సిపాల్ సూపరింటెండెంట్ గారి సహకారంతో నిర్వహిస్తున్నామని తన ఎస్ పి ఎమ్ సిబ్బంది కృషి ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఫార్మ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ భాస్కర్ నాయక్ డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సుష్మ, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మీ సమస్య- మా బాధ్యత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమాన్ని ప్రజల వద్దకే తీసుకొచ్చిందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామపంచాయతీలోని సిండికేట్ నగర్, రాచానుపల్లి గ్రామాలలో మీ సమస్య -మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై నాయకులు అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు అందకపోతే... అర్హులందరికీ అందించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిందని, ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ పాముురాయి రఘు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మంజునాథ్, రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, రాప్తాడు నియోజకవర్గ యాదవ సాధికార సమితి కన్వీనర్ నాగరాజు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, డీలర్ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ రఫీ, వీఆర్వో నరసయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యుగంధర్ (చింటూ) మిత్ర బృందం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో అనాథ శవానికి అంత్యక్రియలు టీయన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు యుగంధర్ (చింటూ) మిత్ర బృందం, రైల్వే పోలీస్ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తి గుడ్డం సమీపంలో రైలు కిందపడి మరణించిన ఉండడం గమనించిన స్థానికులు సమాచారంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని రైల్వే పోలీస్ సిబ్బంది హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని వారి కుటుంబ సభ్యుల కొరకు గాలించక ఫలితం లేదనీ శుక్రవారం అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు.

## పందుల పెంపకం దారులు సహకరించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ , కమిషనర్

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:హిందూపురం పట్టణంలో పందులు వీధిలో విపరీతంగా తిరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ వాహనచోదకులుకు పందులు వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని పుర ప్రజల పందుల బెడద నుంచి కాపాడాల్సిన అవసరం ఉందని కాబట్టి పందుల పెంపకం దారులు సహకారం అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ కమిషనర్ మల్లికార్జునలో పేర్కొన్నారు. బుధవారం పందుల పెంపకం దారులను మున్సిపల్ కార్యాలయం కు పిలిపించి మున్సిపల్ చైర్పర్సన్ డి ఈ రమేష్ కుమార్ కమిషనర్ మల్లికార్జున వారికి తెలిపారు. పందుల పెంపకం దారులు మార్గనిర్దేశకాలు పాటించాలని విపరీతంగా పందులను రోడ్లపై వదిలేసి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దన్నారు వాటిని పట్టణానికి దూరంగా పెంచుకోవాలని ఇప్పటికే అధిక సంఖ్యలో ఉన్న పందులను తరలించుకోవాలని ఒక వారం వ్యవధిలో పందులను నియంత్రణ జరగాలని పేర్కొన్నారు. పెంపకం దారులు లాభార్జన దిశగా వెళితే మున్సిపాలిటీ చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శోభన్, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, శానిటేషన్ , ఎన్విరాన్మెంట్, సెక్రటరీలు, మేస్త్రీలు, పాల్గొన్నారు.



## ఏమ్మా.. కౌన్సిలర్ బాగున్నావా..? మీ బాస్ జెసి ప్రభాకర్ రెడ్డి కుశలమేనా..?

### – తాడిపత్రి టిడిపి మహిళా కౌన్సిలర్ రేష్మ పర్వీన్ బాగోగులు తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

### – భావోద్వేగానికి లోనైన రేష్మ పర్వీన్



తాడిపత్రి, మేజర్ న్యూస్: 'ఏమ్మా..! కౌన్సిలర్.. బాగున్నావా.. మీ బాస్ జేసీ ప్రభాకర్ రెడ్డి క్షేమమేనా' అంటూ తనను కలిసిన తాడిపత్రి టిడిపి మహిళా కౌన్సిలర్ రేష్మ పర్వీన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. దీంతో ఆమె కొంత భావోద్వేగానికి గురయ్యానని 'మేజర్ న్యూస్ తో' ఆమె తన అనుభూతిని పంచుకున్నారు. ఇటీవలే రాష్ట్ర కమిటీ డైరెక్టర్ గా నియమితులైన తాడిపత్రి టిడిపి కౌన్సిలర్ రేష్మ పర్వీన్ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసేందుకు విజయవాడ అక్కడ రాష్ట్ర హస్ కమిటీ చైర్మన్ హసన్ బాష తనను వెంటబెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసుకెళ్లి పరిచయం చేయగా.. చంద్రబాబు తాను ఎంతో సుపరిచితురాలు అయినట్లుగా.. ఏమ్మా..! తాడిపత్రి కౌన్సిలర్ బాగున్నావా.. మీ బాస్ జెసి ప్రభాకర్ రెడ్డి ఎలా ఉన్నారు.. అంటూ ఆప్యాయంగా యోగక్షేమాలు తెలుసుకోవడం తనను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తిందన్నారు. ఇంతటి ఆదరాభిమానాలు, గౌరవ మర్యాదలు తనకు గురుతుల్యులు, రాజకీయ గురువులు జేసీ ప్రభాకర్ రెడ్డి చలువ వల్లే తనకు ఇంతటి ప్రఖ్యాతులు లభించేయని ఆమె ఆనందానికి లోనయ్యారు. ఒక సాధారణ గృహిణిగా ఉన్న తనకు రాజకీయ జీవితం ప్రసాదించి కౌన్సిలర్ గా అవకాశం కల్పించి.. రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చేలా...అందులోనూ స్వయానా టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తనను గుర్తుంచుకొని మరీ తన బాగోగులు, తమ ప్రియతమ నేత యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం తన జీవితంలో మరుపురాని మధుర క్షణాలుగా గుర్తుండిపోతాయని ఆమె భావోద్వేగాన్ని గురయ్యారు. సమాజంలో తనకు ఇంతటి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన తన తండ్రి సమానులు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, సోదర సమానులు జెసి అస్మిత్ రెడ్డి లకు వారి కుటుంబానికి.. తాను తన కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటామని ఆమె సందర్భంగా తెలిపారు.

## ద్విచక్ర వాహన ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

అమరాపురం మేజర్ న్యూస్: మండలంలో ఎర్రగుంటపల్లి గ్రామం నందు మాజీ ఎంపీటీసీ రాజు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నిద్ర గట్ట అలుగుండే గౌడ్ లను బుధవారం మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామి పరామర్శించారు. టిడిపి మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ లోకేష్ ,మాజీ సర్పంచ్ హనుమంతరాయ, సన్న రంగప్ప మరియు హేమావతి పంచాయితీ సీనియర్ నాయకులు కుమారస్వామి , గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, పంచాయితీ టిడిపి అధ్యక్షుడు తిప్పజ్జ ,మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వార్త దినపత్రిక రిపోర్టర్ శివాచారి మరియు అతని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయంపై ఆరా తీశారు. తలకు హెల్మెట్ ధరించడం ద్వారా భారీ ప్రమాదం తప్పిందని విధిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, దీని ద్వారా మీతో పాటు మీ కుటుంబాలు కూడా క్షేమంగా ఉంటారని మాజీ ఎమ్మెల్సీ టిడిపి శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమం నందు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్



మండల కన్వీనర్ నవీన్ కుమార్, సీనియర్ టిడిపి నాయకులు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ నాగరాజు, శ్రీనివాస్, రఘు, మల్లికార్జున, డీలర్ రమేష్, పంచాయతీ కన్వీనర్ నాగరాజ్, ఉప్పార్లపల్లి శివకుమార్, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, బిజెపి నాయకుడు సిహెచ్ హనుమంతరాయప్ప , మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష, చంద్రశేఖర్ గుప్త, యూనిట్ ఇన్చార్జిలు రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ లింగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నప్ప, మాజీ సర్పంచ్ సేకనప్ప, సిద్ధేష్, ఉపాధి హామీ టెక్నికల్ ఈరన్న, వెంకటప్ప,ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రశేఖర్, ప్రదీప్ రెడ్డి, మంజు, గౌడ రంగప్ప, నాగరాజు, ఎర్రగుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## త్యాగపూరిత ఉద్యమాలతోనే స్వేచ్ఛ హక్కులు పొందగలం

### – దళిత మృతవీరులను స్మరించుకుంటు కొవ్వొత్తుల ర్యాలీ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : త్యాగపూరిత ఉద్యమాలతోనే స్వేచ్ఛ హక్కులు సాధించుకోగలమని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. ఆత్మ గౌరవం కోసం ప్రాణాలు అర్పించిన కారంచేడు,చుండూరు దళిత మృత వీరులను స్మరించుకుంటూ బుధవారం రాత్రి ఏడు గంటలకు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. కారంచేడులో 1985 జూలై 17న ఏడుగురు మాదిగలను 1991 ఆగస్టు 6న చుండూరులో పదిమంది మాలలను అత్యంత దారుణంగా చంపారని అదే వరుసలో నీరుకొండ,పొదిరి కుప్పం,లక్ష్మీపేట,తిమ్మసముద్రం వేంపెంటలో అనేకమంది ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటాలలో అశువులు బాశారన్నారు.వీరి ప్రాణ త్యాగాలతోనే 1989లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం వచ్చిందన్నారు.నేటికీ ఎస్సీ,ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు,హత్యలు పరంపర కొనసాగుతూనే ఉండడం బాధాకరమన్నారు.దళితులను అత్యంత కిరాతకంగా హత్య చేసిన ధనవంతులు బలవంతులు కాబట్టి నిర్దోషులుగా దర్జాగా తిరుగుతున్నారన్నారు. పాలకులు మాత్రం



ఎప్పటిలాగానే దళితులపై కపట ప్రేమ చూపుతూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. దళిత గిరిజనులకు రక్షణ కవచమైన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత కావాలన్నారు. కార్యక్రమంలోమాల మహానాడు సుగమంచి శ్రీనివాసులు. ఎమ్మార్పీఎస్ బెంజిమెన్. బేడ బుడగ జంగం అంజి.ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు.సమత సైనిక్ దళ్ ఇండ్ల రమేష్.జై భీమ్ సేన ఆకులేడు ఓబులేసు.ఎస్సీ,ఎస్టీ జేఏసీ రామకృష్ణ, నారాయణస్వామి, బాలు, నాగరాజు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.